

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 28, సెప్టెంబర్ 2026 16 పేజీలు

సోమేశ్వర ఆలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తా..

హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణుగోపాల్



2లో

ఖరీఫ్‌కు దిగులు లేదు..

రబీకీ డోకా లేనట్లేనా?



2లో

భారీ వర్షాలతో జలకళ సంతరించుకున్న వేళ....

నిండుకున్న చిన్న నీటి వనరులు...

చెరువులు కుంటల్లో పుష్కలంగా చేరుకున్న నీరు

పచ్చని పంటలకు ఊతం ఇచ్చిన వర్షాలు

ఊపిరి పీల్చుకొని ఆనందభాష్పాల్లో రైతాంగం

చొప్పదండి,ప్రభాతవార్త: వాతావరణ శాఖలు ఒకపక్క ఎల్ నినో ప్రభావం తీవ్రతను ప్రచారం చేస్తుంటే... గుండె గుబేలుమన్న దీనావస్థలో కొట్టు మిట్టాడుతూ ఈసారి ఖరీఫ్ పంట ఇక ఖతమే అంటూ బేజారెత్తిపోతున్న రైతాంగానికి వరుస వర్షాలతో గ్రామీణ ప్రాంతాల్లోని, పట్టణ ప్రాంతాల్లోని చెరువులు కుంటలు నిండుకుండలా నిండిపోయి జలకళ సంతరించు కోవడంతో సర్వత్రా రైతాంగం ఉక్కిరి బిక్కిరి నుండి బయటపడి ఖరీఫ్ ఇక లాభమే మా పంటలకు డోఖా లేదన్న భరోసాలో ఆనందభాష్పాల్లో కొనసాగుతున్నారు.

బెల్ట్ ఉచ్చులో పల్లెలు ..!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రశాంతతను దెబ్బతీస్తూ, పేద కుటుంబాల ఆర్థిక మూలాలను పిండిపిప్పి చేస్తున్న అక్రమ బెల్ట్ షాపులు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్ పరిధికి ఆనుకుని ఉన్న కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. లైసెన్స్ పొందిన వైన్ షాపు నిర్వాహకులు నిబంధనలను పక్కనబెట్టి.. గ్రామాలలోని కిరాణా కొట్టులు, టీ కొట్టులు, పాకల వెనుక భాగాల్లో ఈ అక్రమ విక్రయ కేంద్రాలను ప్రోత్సహిస్తుండటం గమనార్హం.

మద్యం మత్తులో చిత్తవుతున్న భవిష్యత్తు

విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు

అధిక ధరలకు విక్రయాలు..

ప్రభుత్వ ఆదాయానికి గండి

కొన్ని చోట్ల గుట్టుచప్పుడు

కాకుండా గంజాయి విక్రయాలు?

ఎన్నికలప్పుడే బైండోవర్‌లు..

ఆ తర్వాత పట్టింపులేదా?

2 లో



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు

కాళేశ్వరం నీళ్లు చుక్క కూడా రాలేదు

ధరణి పేరుతో గత పదేళ్లలో భూదోపిడీ.. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు



16లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క కూడా రాలేదని, ఒకవేళ కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సవాల్ విసిరారు. ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్‌లో ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 137వ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించారు.

ఖరీఫ్‌కు దిగులు లేదు..... రబీకీ డోకా లేనట్లేనా?

భారీ వర్షాలతో జలకళ సంతరించుకున్న వేళ....
నిండుకున్న చిన్న నీటి వనరులు...
చెరువులు కుంటల్లో పుష్కలంగా చేరుకున్న నీరు
పచ్చని పంటలకు ఊతం ఇచ్చిన వర్షాలు
ఊపిరి పీల్చుకొని ఆనందభాష్పాల్లో రైతాంగం

చొప్పదండి,ప్రభాతవార్త: వాతావరణ శాఖలు ఒకపక్క ఎల్ నినో ప్రభావం తీవ్రతను ప్రచారం చేస్తుంటే... గుండె గుబేలుమన్న దీనావస్థలో కొట్టు మిట్టాడుతూ ఈసారి ఖరీఫ్ పంట ఇక ఖతమే అంటూ బేజారెత్తిపోతున్న రైతాంగానికి వరుస వర్షాలతో గ్రామీణ ప్రాంతాల్లోని, పట్టణ ప్రాంతాల్లోని చెరువులు కుంటలు నిండుకుండలా నిండిపోయి జలకళ సంతరించు కోవడంతో సర్వత్రా రైతాంగం ఉక్కిరి బిక్కిరి నుండి బయటపడి ఖరీఫ్ ఇక లాభమే మా పంటలకు డోఖా లేదన్న భరోసాలో ఆనందభాష్పాల్లో కొనసాగుతున్నారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో ఎక్కువగా వరి పంటను వేస్తూ ఉన్న రైతన్నకు పూర్తిస్థాయిలో నీటి వినియోగమే అవసరం ఉండడంతో ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు మొఖం చాటేయడం ఎల్ నినో ప్రభావం తీవ్రత ఎక్కువగా ఉండి వర్షాలే కురువవు అని ఒక ప్రక్క వాతావరణ శాఖ హెచ్చరిస్తూ వస్తున్న నేపథ్యంలో వరుస వర్షాలు రైతాంగానికి ఎంతో ఊరటను ఇచ్చాయి. మరో ప్రక్క వాణిజ్య పంట అయిన పత్తి పంటను రైతాంగం ఖరీఫ్ సీజన్లోని ఎక్కువగా వేస్తూ వస్తూ ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వేలాది ఎకరాల్లో రైతులు ఎక్కువగా పత్తి పంటను సాగు చేస్తూ వస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంట ఎరుపు రంగు ఎక్కి కాతకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వేలాది రూపాయల పెట్టుబడి నష్టపోతున్నామన్న దిగాలులో ఉన్న రైతులకు వరుస వర్షాలతో పత్తి పంట నేడు ఏపుగా పెరిగి కాతకు వచ్చి ఖాత ఎక్కువగా కాయలు గుత్తులు గుత్తులుగా వేయడంతో ఈసారి పత్తి దిగుబడి ఎక్కువగా వస్తుందన్న పూర్తిస్థాయి ధీమాలో పత్తి రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే మొక్కజొన్న పంట సైతం ఖరీఫ్ ప్రారంభంలో పంట వేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో పంట నష్టపోయే పరిస్థితి లో ఉన్న రైతాంగానికి వరుస వర్షాలు కురియడంతో నేడు మొక్కజొన్న కంకి పెద్ద మొత్తంలో రావడంతో ఇప్పటికే రైతులు పచ్చికంకిని పెద్ద మొత్తంలో అమ్ముకొని లబ్ధి పొందుతూ ఉన్నారు. ఎకరాకు పత్తి పంటకు పెట్టుబడి దిగుబడి వచ్చేవరకు లక్ష వరకు పెట్టిన రైతుకు ఆ స్థాయి లో దిగుబడి కూడా వస్తుందన్న నమ్మకంలో రైతాంగం ఉంది. రబీ పంటపై కూడా రైతులు ఆశలు పెంచుకున్నారు. కానీ ఇంకా రెండు మూడు వర్షాలు భారీ స్థాయిలో కురిసినట్లయితే పూర్తిస్థాయిలో అన్ని చిన్న నీటి వనరులు నిండుకొని రబీ సీజన్లో కూడా పంటల కు పూర్తిస్థాయిలో నీరు అంది ఇబ్బంది లేకుండా ఉండే అవకాశం ఉంటుంది. చొప్పదండి మండలంలో రేవెల్లి పెద్ద చెరువు వరుస వర్షాలతో పూర్తిస్థాయిలో నిండుకుంది. దీని దిగువ స్థాయిలో రేవెల్లి, దేసాయిపేట, చిట్యాలపల్లి, రాగం పేట రైతులకు చెందిన భూములు పెద్ద మొత్తంలో ఉండి ఎక్కువగా వరి పంట వేయడంతో ఈ చెరువు నుండి వచ్చే నీటితో పూర్తిస్థాయిలో పంట చేతికందే వరకు నీటి కి డోఖా లేదు. చొప్పదండి పట్టణంలోని ప్రధాన చెరువు వర్షాలతో నిండుకొని జలకళ సంతరించుకుంది. దీంతో ఒక ప్రక్క భూగర్భ జలాల నీటి సామర్థం పెరిగి పట్టణ ప్రజలకు తాగునీటి కటకట లేకుండా అవకాశం ఏర్పడింది. చెరువు దిగువన ఉన్న వరి పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందే అవకాశం కలిగింది. వెదురు గట్టలో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో వర్షాలతో



నిండుకొంది. దీని పరిధిలో వేలాది ఎకరాల సాగు విస్తీర్ణంలో వరి పంట విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో పంట చేతికందే వరకు నీటి వసతి సౌకర్యం ఈ చెరువు నిండుకుంది. మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో చెరువులు పూర్తిస్థాయిలో నీటి సామర్థం చేరుకొని జలకలను సంతరించుకోవడంతో రైతాంగం సర్వత్ర సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఎల్ నినో ప్రభావం అంటూ భయపెట్టారు...



ఖరీఫ్ సీజన్లో ఎక్కువగా 5 ఎకరాల్లో వరి పంటనే వేశాను. ప్రారంభంలో వర్షాలు పడకపోవడంతో ఎల్ నినో తీవ్రతను ప్రచారం చేస్తుంటే వేసిన పంట ఇక చేతికి అందదు అనుకున్నాను. కానీ వరుస వర్షాలు ప్రాణాన్ని తీసుకువచ్చాయి. ప్రస్తుతం పంట పూర్తిస్థాయిలో పరి పక్వతతో పచ్చగా కళకళలాడుతుంది. ఈసారి గత ఏడాది కంటే ఎక్కువ దిగుబడి వస్తుందన్న నమ్మకం కలిగింది.

మారం యువరాజ్ యాదవ్, రైతు, వెదురు గట్ట

పంట నష్టం లేకుండా వరుస వర్షాలు కాపాడాయి



ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న పంటతోపాటు వరి పంటను వేయడమే కాకుండా పత్తి పంటను కూడా వేశాను. ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్టపోతామన్న భయం లో ఉన్నాను. వరుస వర్షాలు కొరయడంతో పంట అంతా చిగురించి మంచి పక్వానికి చేరుకుంది. ఈసారి పత్తి ఎక్కువగా దిగుబడి వస్తుందన్న నమ్మకం ఏర్పడింది.

కళ్లెం ప్రవీణ్ రెడ్డి, రైతు, చొప్పదండి

వరి పంట దిగుబడి పై నమ్మకం కలిగింది



వాతావరణం భయపెట్టిన పరిస్థితుల్లో వర్షాలు సరైన సమయంలో కురియడంతో ఖరీఫ్ లో వేసిన వరి పంట పై ఆశలు చిగురించి, పంట దిగుబడి పై పూర్తిస్థాయిలో నమ్మకం ఏర్పడింది. దీంతో పెట్టిన పెట్టుబడి తిరిగి రావడమే కాకుండా పంట సాగు పై మంచి లాభాలు పొందుతామన్న నమ్మకం ఏర్పడింది.

రాజన్నల రాజు, రైతు, చొప్పదండి

మా గ్రామ సోమేశ్వర ఆలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తా..

రూ. 5 లక్షల విరాళం.. హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణుగోపాల్

మానకొండూర్: ప్రభాతవార్త : మా స్వగ్రామమైన మానకొండూర్ గ్రామంలోని పురాతనమైన సోమేశ్వర ఆలయ పునర్నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తామని హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణుగోపాల్ అన్నారు.ఆదివారం మానకొండూరు గ్రామంలోని పురాతనమైన సోమేశ్వర ఆలయ ప్రాంగణాన్ని హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ సందర్శించి, పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ తమ స్వగ్రామమైన ఆలయ పునర్నిర్మాణం కోసం తన వంతుగా రూ. 5 లక్షల విరాళం అందజేస్తూ, అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సోమేశ్వర ఆలయం మన మానకొండూరు చారిత్రక వారసత్వం, మన సంస్కృతికి ప్రతీక అని, శిథిలావస్థలో ఉన్న ఈ పురాతన ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం మనందరి బాధ్యత. ఆలయ నిర్మాణం పూర్తయ్యే



వరకు నేను ముందుండి బాధ్యత తీసుకుంటాను అని పేర్కొన్నారు. అంతేకాకుండా సొంత గ్రామమైన మానకొండూర్ లో చేపట్టే ఇతర అభివృద్ధి పనులకు కూడా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ మెజిస్ట్రేట్ బానోతు రాజేశ్వర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, తాసిల్దార్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, జీవి రఘునందన్ రావు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, పాల్గొన్నారు

గత పాలకుల అవినీతి అక్రమాలను బయటపెడతా.

మానకొండూర్,ప్రభాతవార్త :చీపదేళ్లపాటు సొసైటీలో జరిగిన అవినీతి అక్ర మాలను బయటపెట్టి, అక్రమార్కులపై పోలీసు కేసు నమోదు చేస్తామ ని, సొసైటీ పై ఉన్న రైతుల నమ్మకాన్ని నిలబెడతామని ఊటూర్ సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రంగపేట గ్రామంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా సొసైటీ సీఈవో మిట్టపల్లి రవీందర్ వార్షిక నివేదికను సంఘం సభ్యులకు చదివి



వినిపించారు. సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లలో తాలు పేరుతో ఒక క్వింటాలకు నాలుగు, ఐదు కిలోలు రైతుల నుండి దోపిడి చేశారని గ్రామ రైతులు ఆరోపించారు. సొసైటీలో రైతులకు సరిపడే ఎరువుల బస్తాలను, పురుగుల మందులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

బెల్ట్ ఉచ్చులో పల్లెలు

మద్యం మత్తులో చిత్తవుతున్న పేదల భవిష్యత్తు
విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు
అధిక ధరలకు విక్రయాలు.. ప్రభుత్వ ఆదాయానికి గండి
కొన్ని చోట్ల గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు?
ఎన్నికలప్పుడే బైండోవర్‌లు.. ఆ తర్వాత పట్టింపులేదా?

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రశాంతతను దెబ్బతీస్తూ, పేద కుటుంబాల ఆర్థిక మూలాలను పిండిపిప్పి చేస్తున్న అక్రమ బెల్ట్ షాపులు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్ పరిధికి ఆనుకుని ఉన్న కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. లైసెన్స్ పొందిన వైన్ షాపు నిర్వాహకులు నిబంధనలను పక్కనబెట్టి.. గ్రామాలలోని కిరాణా కొట్టులు, టీ కొట్టులు, పాకల వెనుక భాగాల్లో ఈ అక్రమ విక్రయ కేంద్రాలను ప్రోత్స హిస్తుండటం గమనార్హం.

ప్రశాంతత కరువై.. గృహహింస పెరిగి..

ఎక్కడో టౌనుకు వెళ్లి మద్యం తెచ్చుకోవాల్సిన పనిలేకుండా, గ్రామాల్లోనే సమయం సందర్భం లేకుండా 24 గంటలు మద్యం అందుబాటులో ఉంచుతుండటంతో పల్లెల్లో నిత్యం రచ్చ మొదలవుతోంది.రెక్కల కష్టం మత్తుపాలు: రోజువారీ కూలీలు, కార్మికులు కష్టపడి సంపాదించిన డబ్బులను సాయంత్రానికి ఈ బెల్ట్ షాపుల్లోనే తగలేస్తున్నారు. దీంతో కుటుంబ పోషణ, పిల్లల చదువులు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.ఆడవారికి నరకం: మద్యం మత్తులో ఇళ్లకు చేరుతున్న పురుషులు నిత్యం భార్యాపిల్లలను వేధిస్తుండటంతో గ్రామాల్లో గృహహింస కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. యువత భవిష్యత్తు నాశనం: సులభంగా మద్యం లభిస్తుండటంతో కాలేజీ విద్యార్థులు, యువకులు తక్కువ వయస్సులోనే మద్యానికి బానిసలవుతున్నారు.

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ?

ఏ గ్రామంలో చూసినా కనీసం రెండు మూడు కంటే ఎక్కువ అక్రమ మద్యం దుకాణాలే దర్శనమిస్తున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు సంబంధిత అధికారులకు నెలవారీ మామూళ్లు చెల్లిస్తూ, టౌన్‌లోని వైన్ షాపుల నుండి విచ్చలవిడిగా మద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎమ్మార్పీ కంటే అత్యధిక ధరలకు విక్రయిస్తూ అక్రమార్కులు అధిక లాభాలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే ఇవి వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఈ బెల్ట్ షాపుల నీడలోనే కొందరు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్మకాలు కూడా సాగిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికలప్పుడే అరికట్టడాలు ఆ తర్వాత పట్టింపు లేదా?

ఎన్నికల సమయం వచ్చినప్పుడు మాత్రమే పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఎంతో శ్రద్ధ వహించినట్లు నటిస్తూ.. గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపేవారిని స్టేషన్లకు పిలిపించి తహసీల్దార్ల ముందు ఖిబైండోవర్‌ఖి చేస్తుంటారు. కానీ ఎన్నికలు ముగియగానే మళ్లీ గ్రామంలో అక్రమ మద్యం ఏరులై పారుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు నిలదీస్తున్నారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలి!

"ప్రభుత్వం కోట్ల రూపాయిల లైసెన్స్ ఫీజులు తీసుకుని వైన్ షాపులకు అనుమతి ఇస్తే, గ్రామాల్లో ఈ అక్రమ దుకాణాలు ఏ ప్రాతిపదికన నడుస్తున్నాయి? అధికారులు వీరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? బెల్ట్ షాపు నిర్వాహకులు పేదవారిని పీల్చి పిండి చేస్తుంటే మా కుటుంబాలు బజారున పడే పరిస్థితి వస్తోంది."!!

బాధిత గ్రామాల మహిళల ఆవేదన

ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో వెలిసిన అక్రమ బెల్ట్ షాపులను తక్షణమే అరికట్టాలని, వీటి వెనుకున్న అక్రమార్కులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కడుపులో నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త: జగిత్యాల నర్సింగపూర్ శివారు లో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా డోన్ మండలం దొరపల్లికి చెందిన రాచోటి అద్దాల చరణ్(24) బైక్ పై గ్రామాల్లో చిల్లర బట్టల వ్యాపారం చేసుకునేవాడు, ఆదివారం ఎప్పటిలాగే వృతి పని పై ఇంటి నుండి బయల్దేరిన చరణ్ తిరిగి ఇంటికి రాలేదని,కుటుంబ సభ్యులు వెతకగా,



బల్వంతపూర్ శివారులోని వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించినట్లు,చరణ్ గత కొన్ని ఏళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతూ నే వాడని, మృతుని తండ్రి ఎల్లయ్య ఈ మేరకుమల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు , దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు,

ఓటు వేయలేదన్న కక్షతోనే తమ కుటుంబంపై భౌతిక దాడి

బాధిత కుటుంబ సభ్యులు బత్తుల సది, బత్తుల శంకరమ్మ



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఓటు వేయలేదన్న కక్షతోనే తమ కుటుంబంపై భౌతిక దాడికి పాల్పడ్డారని పెద్దకల్వల గ్రామానికి చెందిన బత్తుల కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు బత్తుల సది, బత్తుల శంకరమ్మ మాట్లాడారు. బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన సలేంద్ర శ్రీకాంత్, సలేంద్ర వెంకటేష్ తమను అడ్డగించి కర్రలు, రాళ్లతో దాడి చేశారని తెలిపారు. గొర్రెల కాడి నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా సలేంద్ర శ్రీకాంత్, సలేంద్ర వెంకటేష్ తనను అడ్డగించి మొదట కర్రలతో, ఆపై రాళ్లతో కొట్టారని ఆరోపించారు. వార్డు సభ్యుడిగా పోటీ చేసిన వ్యక్తికి తాము ఓటు వేయలేదనే కక్షతోనే ఈ అటాక్ చేశారని, ఆ తర్వాత ఇంటికి వచ్చి కూడా కుటుంబ సభ్యులపై దాడికి తెగబడ్డారని తెలిపారు. గత 5, 6 సంవత్సరాలుగా సలేంద్ర కుటుంబానికి తమకు మధ్య వివాదాలు నడుస్తున్నాయని, గతంలో బనాయించిన తప్పుడు కేసును కోర్టు కొట్టివేసిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి కక్షగట్టి ఇప్పటి వరకు తమపై 3 సార్లు దాడి చేశారని, తన తల్లి, తమ్ముడిపై కూడా దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి తీవ్ర ప్రాణభయం ఉందని, భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే దాడి చేసిన వారే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. బత్తుల శంకరమ్మ మాట్లాడుతూ.. 3 రోజుల క్రితం సలేంద్ర శ్రీకాంత్, సలేంద్ర వెంకటేష్ తమ ఇంట్లోకి అక్రమంగా చొరబడి భర్తతో పాటు తనపై దాడి చేశారని, పిల్లలను భయభ్రాంతులకు గురిచేసి ఇంట్లోని సామాగ్రిని చెల్లాచెదురు చేశారని తెలిపారు. దాడి సమయంలో పోలీసులకు ఎమర్జెన్సీ ఫోన్లు చేసినప్పటికీ తక్షణ స్పందన రాలేదని ఆరోపించారు. దాడి తాలూకు వీడియోలు, వైద్య పరీక్షల రిపోర్టులను పోలీసులకు సమర్పించినట్లు చెప్పారు. తమకు తక్షణ రక్షణ కల్పించి, నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటి చుట్టూ పేకాట, మద్యం దందాలు పెరిగిపోవడంతో రాత్రి వేళల్లో బయటికి వెళ్లేందుకు భయమేస్తోందని, రాజకీయ బలంతో తమను బెదిరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం చేయాలని కోరారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్, ఐపీఎస్ గారు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ పోషించిన పాత్ర, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీ యమని అన్నారు. తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన సేవలు, ప్రజా సమస్యలపై ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ. వేణుతో పాటు సిబ్బంది పాల్గొని ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు.

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు,స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ నిజాం పాలనలో వందేమాతరం పాడితే శిక్షి చే రోజుల్లో బాధితుల తరుపున లాయర్ గా వాదించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యోధుడు అని కొనియా డారు. బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటం చేసి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి సైతం స్వచ్ఛందంగా రాజీనా మా చేసిన తెలంగాణ వాది.తన చివరి శ్వాస వరకు తెలంగాణ కోసమే పోరాటం చేసిన ఉద్యమకారుడు అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిం చినప్పుడే మనం అయనకిచ్చే నిజమైన నివాళి అని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో బి.సి సంక్షేమ శాఖ అధికారి, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడి ప్రాణాలు కాపాడిన బ్లూకోట్స్ సిబ్బంది

బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని బ్లూకోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.కొడిమ్యాల మండలం దొంగలమర్రి చెక్‌పోస్ట్ సమీపంలో శంకర్రావుపేట గ్రామానికి చెందిన వంశీ, వయస్సు 23 సంవత్సరాలు, కుటుంబ కలహాల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు 112 డయల్‌కు సమాచారం అందింది.సమాచారం అందిన వెంటనే కొడిమ్యాల బ్లూకోట్స్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి తక్షణమే చేరుకుని కాపాడడం తో పాటు పరిస్థితిని గమనించి యువకుడికి ధైర్యం చెప్పడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగించి, అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు.విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు.బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వేగంగా స్పందించి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడారు.అలాగే, ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, జీవితంలో ఎలాంటి కష్టాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.



నేరాలు-దారుణాలు



నేత్రదాత కొట్టూరి లింగయ్య సంస్మరణ సభ

ఓదెల,ప్రభాతవార్త: నేత్రదాత కొట్టూరి లింగయ్య సంస్మరణ సభను ఓదెల మండలంలోని కొమిరె గ్రామంలో ఆదివారం ఆయన నివాసంలో కుటుం బ సభ్యులు అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీరదానాలపై అవగాహన కల్పించారు.నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కొట్టూరి లింగయ్య కుటుంబ సభ్యులు భార్య భూలక్షి మ్మ, కుమారులు రాజయ్య, శ్రీనివాస్, కోడళ్లు పద్మ, లత, మనుమలు, మనుమరాళ్లకు సదాశయ ఫౌండేషన్ తరఫున జ్ఞాపికలను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ అధ్యక్షులు మూల ప్రేమసాగర్ రెడ్డి, సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, సూత్రాల రవి, క్యాతం మల్లేశం,మేము సారంగం, సింగనవేని నరసింహులు, పలకల లింగారెడ్డి తదితరులు నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందించారు.

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం...



రామడుగు ప్రభాతవార్త : మండల కేంద్రం లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమవడం గ్రామంలో చోటు చేసు కుంది. వివరాల్లోకెళ్తే వేముల రాజేశం చెందిన గూన పెంకుటిల్లు ఆదివారం ఉదయం షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగి ఇల్లు అంటుకుంది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఎం డి. మొయిజ్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించి వారి సహకా రం తో మంటలను ఆర్పివేశారు. ఇంట్లో ఫర్నిచర్ పూర్తిగా కాలి బూడిదగా మారాయి.ఎలాంటి ప్రాణ హాని జరుగలేదు. భాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా చూస్తానని సర్పంచ్ మొయిజ్ హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త రోడ్డు ప్రమాదంలో ఒకరి మ తి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి పెగడ పల్లి గ్రామం నుండి ఆదివారం నాన్సా ంపల్లి వెళ్ళే దారిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున నంసనిపల్లె గ్రామానికి చెందిన ఈరవేని సమ్మయ్య, ఎదురెదురు గా ఈ ద్విచక్ర వాహనం కా రు ఢీకొని మృతి. చెందాడు మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మృతుడు నంసనిపల్లె నుంచి పెగడపల్లి లో ఉన్న చిన్న బిడ్డ ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. కార్ డ్రైవర్ మెరుగు యువన్ కుమార్, మండలం, కనగర్తి గ్రామ వాసిగా గుర్తించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు

వృద్ధుడి ఆత్మహత్య



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త : మండలం పరిధిలోని మంగపేట గ్రామానికి చెందిన న్యాల రాములు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడికి సుమారు ఆరు నెలల క్రితం హెర్నియా ఆపరేషన్ జరిగిందనిఅప్పటి నుంచి ఆయనకు తరచుగా తీవ్ర కడుపునొప్పి వస్తుండేది, కుటుంబీకులు తెలిపారు రాములును పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారఅక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు, మెరుగైన వైద్యం కోసం కరీం నగర్ ఆసుపత్రికి తరలించారు కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమ ధ్యలో మృతి చెందారుఆసుపత్రికి చేరుకోగానే డాక్టర్లు పరీక్షి చి ఆయన చనిపోయినట్లు ధృవీకరించారు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు వేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వార్తలు తెలిపారు

ఘనంగా కొండ లక్ష్మణ్ బాబుజి IIవ జయంతి

కోరుట్ల, ప్రభాతవార్త :

కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో బాబూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విగ్రహ కమిటీ చైర్మన్ రుద్ర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి విజయ ఆజాద్, డాక్టర్ జేఎన్. వెంకట్, ప్రజా సంఘాల జేఏసీ పేట భాస్కర్ లు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ గొప్ప నాయకుడు అని నిరంతరం తెలంగాణ కొరకు శ్రమించిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్,విగ్రహ కమిటీ ముఖ్య సమన్వయ కర్తలు ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, గుడ్ల మనోహర్, జిల్లా ధనంజయ్, జక్కుల జగదీశ్వర్ ఎక్కలేని నవీన్ లు,పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, పద్మశాలి మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, పోపా పట్టణ అధ్యక్షులు అందె శివప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్స్ అనిల్, తిరుమల వాసు,కస్తూరి లక్ష్మీనారాయణ, కొక్కెర వెంకటేష్,,పుప్పాల ప్రభాకర్, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి కస్తూరి రమేష్ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ కోశాధికారి మార్త సతీష్, పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులుకటుకం వినయ్ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, అందె రాజ్ కుమార్ మాజీ కౌన్సిలర్స్ పెండింగ్ గణేష్, జిందం లక్ష్మీనారాయణ,పండిత్ రాజేశ్వర్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం ర్నాజ, మాజీ పద్మశాలి అధ్యక్షులు జక్కుల ప్రసాద్,



కాంగ్రెస్ నాయకులు,వేగ్యారపు మురళి, మహిపాల్ రెడ్డి, నయీమ్,కటుకం చంద్ర శేఖర్, కటుకం దివాకర్ లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలి శ్రీనివాస్, చింతామణి ప్రభు, బీజేపీ నాయకులు,ఆకుల రంజిత్,ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్,చెటపెల్లి రంజిత్,లు పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు రుద్ర సుధాకర్, ఆడెపు నరేష్,కస్తూరి జ్యానేశ్వర్,చెట్ పెల్లి శంకర్,గోనే శంకర్, ఎక్కలుదేవి సురేందర్,గోనే రాజేష్ ఖన్నా, యువత ఉపాధ్యక్షులు రాదం మహేందర్, చిలుక శ్రీనివాస్లు పాల్గొన్నారు. పోపా ఆధ్వర్యంలో పోపా ఆధ్వర్యంలో బీసీలకు రాజకీయ చైతన్యం కల్పించడం కొరకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికల తో పాటు నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భోగ శ్రీధర్, కోశాధికారి మహేష్, సభ్యులు అందె రాజేంద్ర ప్రసాద్, గడ్డం రాజేంద్రప్రసాద్, అల్లే ధనుంజయ్, పోపా సభ్యులు పాల్గొన్నారు

మాస్టర్ తైక్వాండో క్లబ్ నుంచి 7 మంది బ్లాక్ బెల్టర్లు

జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షలో 7 మంది క్రీడాకారుల ప్రతిభ



కోరుట్ల, ప్రభాతవార్త : సెప్టెంబర్ 27 ఆదివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ తైక్వాండో బ్లాక్ బెల్ట్ ఎగ్జామినేషన్‌లో కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన 7 మంది క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ విజయంతో మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి ఇప్పటివరకు బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారుల సంఖ్య 21కు చేరింది. క్రమశిక్షణ, నిరంతర సాధన, కఠోర శ్రమ, పట్టుదలతో క్రీడాకారులు సాధించిన ఈ విజయం పట్ల అకాడమీ నిర్వాహకులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి మాస్టర్, ట్రెజరర్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గాందె సంతోష్ కుమార్, పలువురు సీనియర్ మాస్టర్లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్, నేషనల్ రిఫరీ, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నావనంది రమేష్ మాట్లాడుతూ తమ అకాడమీ నుంచి ఇప్పటివరకు 21 మంది బ్లాక్ బెల్టర్లు తయారవడం ఎంతో గర్వకారణమని తెలిపారు

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త :



స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సామాజిక హక్కుల పోరాట నేత ఆచారి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శ స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలన్నారు. సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వా జయంతి ఉత్సవ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తొలి దశ తుది దశ వరకు అనేక పోరాటాలు నిర్వహించారని తన ఇల్లు నే ఉద్యమ కేంద్రంగా నిర్వహించా లన్నారు. బీసీ కులాలకు చెందిన వారి హక్కుల కోసం చట్టసభలలో తన వానిని వినిపించారని, బీసీ బిల్లులు అమలు కానందున తన పదవికి రాజీనామా చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి రాజకీయ నాయకులు యువతరం ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జువ్వాడి కృష్ణారావు, అన్నం అనీల్, ఎడ్ల రమేష్ నాయకులు మాజీ కౌన్సిలర్లు, కమిటీ నేతలు చిన్న విశ్వనాథం, రాస భూమయ్య, సుతారి రాములు, పాతాళ విజయ్, మహమ్మద్ మోలానా, రాచకొండ పెద్ద దేవయ్య, ఓటరుకారి శ్రీనివాస్, గంగాధర్,అడ్వకేట్ కొంతం రాజం, రామిళ్ళ రాంబాబు, కొంచెం శంకర్,ఎండి ముక్రం, అందే వంశీకృష్ణ పాల్గొన్నారు

సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు



భీమారం, ప్రభాతవార్త : ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. భీమారం మండలం వెంకట్రావుపేటలో శనివారం రాత్రి మేడిపల్లి, భీమారం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో సభ ఏర్పాట్లు, జన సమీకరణపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామాల వారీగా జన సమీకరణ బాధ్యతలు చేపట్టిన నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణా, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి కార్యకర్త సభ విజయవంతానికి బాధ్యతగా పనిచేయాలని ఆది శ్రీనివాస్ సూచించారు. ఇట్టి కార్యక్రమం లో మేడిపల్లి, భీమారం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



అల్లె రక్షా పెయింటింగ్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల ప్రాథమిక ఎస్ఆర్ఎస్పి క్యాంప్ గడి పాఠశాల కల్లూరు పూర్వ విద్యార్థిని అల్లే రక్షా పెయింటింగ్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె. రాము చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసాపత్రం అందుకున్నారు. రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర సూర్యనారాయణ స్వామివారి త్రికుటాలయం (గుడికోట)లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం విద్యార్థినికి ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యు పి పి టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ III జయంతి వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను కొండాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు అనుముల విలాస్, ప్రధాన కార్యదర్శి డి.దశరథం, సంయుక్త కార్యదర్శి కె.సురేష్, కోశాధికారి అనుముల బుచ్చన్నతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉల్లాస్ పరీక్ష, వయోజన విద్య కార్యక్రమం



మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త: మండలంలోని ఆత్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠ శాలలో ఆదివారం ఉల్లాస్ పరీక్ష- వయోజన విద్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వయోజన విద్యార్థులు పాల్గొని,ఉత్సాహంగా పరీక్ష రాశారు.అనంతరం సర్పంచ్ చిలివేరి విజయ విజయ్ గౌడ్ మాట్లాడుతూ..వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొం దించడమే కార్యక్రమం ఉద్దేశ్యం అని,చదువుతోనే అభివృద్ధి, అక్షరాస్యత తోనే సాధికారత లో భాగంగా ఆత్మనగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సంపంగి యమున మైసరెడ్డి, ఐకెపి సీఏ రేఖ,మహిళా సంఘం అధ్యక్షులు, మహిళలు, పాల్గొన్నారు.

గొర్రెల కాపరులకు ఆర్థిక భరోసా కల్పించేలా నూతన బీమా పథకం అమలు

గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: గొర్రెల కాపరుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గొర్రెలు, మేకల బీమా పథకాన్ని ప్రారంభించడం పట్ల గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం తరఫున హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గొర్రెలు, మేకల పెంపకందారులు, సంఘాల నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చిత్ర పటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకం రాష్ట్రంలో వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉందని, అనుకోని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదం, వ్యాధులు, కుక్కల దాడి, విష ఆహారం, ఇతర కారణాల వల్ల పశువులను కోల్పోయినప్పుడు పెంపక ందారులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీమా రక్షణ కల్పించే నిర్ణయం పెంపకందారులకు, పశు పోషకులకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందడుగు వేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి మరియు



మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత, ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారాయుడుకు గొర్రెలు కాపరుల సంక్షేమ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్స బక్కయ్య యాదవ్, పెగడ రమేష్ యాదవ్, తాత రాజు యాదవ్, సామ తిరుపతి యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఉడుత పర్వతాలు యాదవ్, అట్ల సాగర్ యాదవ్, నాగరాజు యాదవ్, సర్పంచులు గోగు రాజ య్య, మాధరవేణి మల్లేష్ ధారవేణి, ధారవేణి పోషన్న, దాడి చంద్రమౌళి, దాడి రవి, తాత సదానందం, అసరీ రాయమల్లు, నర్రా కుమార్, గట్టయ్య, బొడ్డు చంద్రయ్య, మాదరవేని గట్టయ్య, వినోద్, శ్రీనివాస్, రాజేశం, పొలవేని కుమార్, మేకల కుమార్, దాడి కనకయ్య పాల్గొన్నారు.

బాపూజీ సేవలు చిరస్మరణీయం

సామాజిక న్యాయం కోసం ఆయన పోరాటం స్ఫూర్తిదాయకం..
మేయర్ కొలగాని, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి
కొండా లక్ష్మ ణ్ బాపూజీకి ఘన నివాళి

కరీంనగర్, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ జీవితం, పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్ బైపాస్ చౌరస్తాలోని ఆ మహనీయుడి విగ్రహానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ ఆత్మగౌరవం, బడుగు బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మ ణ్ బాపూజీ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. పదవులు, అధికారాల కంటే ప్రజల హక్కులకే ప్రాధాన్యమిస్తూ జీవితాంతం ప్రజాసేవకు అంకితమైన మహనీయుడిగా ఆయన సేవలను మేయర్ అడిషనల్ కలెక్టర్ కొనియాడారు.కొండా లక్ష్మ ణ్ బాపూజీ నిస్వార్థ ప్రజాసేవ, విలువలతో కూడిన రాజకీయ జీవితం, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రక పాత్ర, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం,



సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మ ణ్ బాపూజీ చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందేలా కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, బీసీ సంక్షేమ శాఖ ఎం. అనిల్ ప్రకాష్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, వేముల కవిత చంద్రశేఖర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, జిల్లా గౌరవ అధ్యక్షుడు వాసాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణహరి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుడిమళ్ల శ్రీనివాస్, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి అల్స భద్రయ్య, మాజీ సుడా డైరెక్టర్ వంగర రవీందర్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు మెతుకు కృష్ణ చైతన్య, జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గం నర్సయ్య, ప్రచార కార్యదర్శి మార్క ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతోనే క్రమశిక్షణ.. ఆత్మవిశ్వాసం..

పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మ ణ్, ..
టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థుల్లో క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపొందుతాయని పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మ ణ్, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సుల్తానాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ విజయమే లక్ష్యంగా హోరాహోరీగా తల పడ్డారు. ఈ సందర్భంగా లక్ష్మ ణ్, కోడం అజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. క్రీడా పోటీలు గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొం దిస్తాయని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పోటీలను కనుకుంట్ల లక్ష్మ ణ్, కోడం అజయ్, నోడల్ ఆఫీసర్ శోభారాణి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, అధ్యక్షుడు సురేందర్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్యాల రవీందర్, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వేముల కిరణ్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ తాండ్ర ప్రణయ్, వెంకటేష్, ఇక్బాల్, ఖాజాబీ, శైలజ, విష్ణు, ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ సత్య నారాయణ, శ్రీకాంత్, రాజ్‌కుమార్, గౌతమ్‌రెడ్డి, కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సింగపూర్‌లో మల్యాల వాసుల గెట్ టుగెదర్



మల్యాల, ప్రభాతవార్త: ఉపాధి కోసం సింగపూర్ వెళ్లిన మల్యాల కు చెందిన యువకు లంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకు న్నారు, నిత్యం డ్యూటీ వరంగా వివిధ ప్రదేశాలలో బిజీగా ఉండే వీరంతా ఒకే వేదికపై కలుసుకోవడం కోసం సింగపూర్ లోని సింబ వాంగ్ రిక్రియేషన్ సెంటర్లో భారీ ఎత్తున గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని ఆనందోత్సవాల మధ్య ఒకరికి ఒకరు తమ ఆత్మీయతను పంచు కున్నారు, ఈ సందర్భంగా ఆటపాటల స్టెప్పులతో ఉల్లాసంగా గడిపారు, మల్యాల కు చెందిన భూక్య రాజేందర్, చిలుక సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి,



బాపూజీ ఆశయాలే మనకు మార్గదర్శకం

పోరాటాలే జీవిత పాఠాలు.. తెలంగాణ కోసం కీలక పాత్రనేత
రంగానికి అండగాహక్కుల కోసం నిరంతర పోరాటం

గోదావరిఖని,ప్రభాత వార్త: కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని రామ గుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఆదివారం కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొండా లక్ష్మ ణ్ బాపూజీ జీవితం పోరాటాలు, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. 1915 సెప్టెంబర్ 27న వాంకిడిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే అన్యాయాలను ఎదిరించారని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. అనంతరం నిజాం పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరే కంగా సాగిన పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేయడంతోపాటు వారి ఆర్థికాభివృద్ధికి ఆప్కో సంస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, కార్పొరేటర్లు వెంగళ బాపు, ముస్తాఫా, గట్ల రమేష్, ధూళికట్ట సతీష్, నాయకులు మారెల్లి రాజిరెడ్డి, రంజిత్, అభిషేక్, పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు శంకర్, బూర్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు



అమానుష కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం..

అంతర్గాం, ప్రభాత వార్త : సమాజం లో సంపదను సృష్టించే శ్రామిక వర్గాలను కులాల వారిగా విభజించే కుల వ్యవస్థ, దానిని బలపరిచే మనువాద కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు తోకల రమేష్ అన్నారు. ఆదివారం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట లో మహాత్మా జ్యోతి రావు ఫూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ 154 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన సదస్సు నిర్వహించి ఈ మేరకు మాట్లాడారు. ఈ నెల 24 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఎం. ఎల్. న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం అవగాహన సదస్సు లు నిర్వహించి ప్రజలను చైతన్య పరుచనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో సిపిఐ ఎం. ఎల్.న్యూ డెమోక్రసీ దాని అనుబంధ సంఘాల నాయకులు గుజ్జుల సత్య నారాయణ రెడ్డి, ఈదునూరి నరేష్, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, మాలేం తిరుపతి, ఉప్పులేటి లింగయ్య పాల్గొన్నారు..

ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

కరీంనగర్, ప్రభాత వార్త : కొండ లక్ష్మ ణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.. స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన కొండ లక్ష్మ ణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని 90 సంవత్సరాలపై వయసులో కూడా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కోసం నిరాహార దీక్ష చేసిన వ్యక్తి అని , మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచిన మహనీయుడు లక్ష్మ ణ్ బాపూజీ ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనునిత్యం పాటుపడిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులు కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ IIIవ జయంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజాం వ్యతిరేక పోరాటంలో మరియు తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమైనదని కొనియాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన తన పదవులను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శరత్ గౌడ్, మాట్ల సోమయ్య, ముద్దం సత్యనారాయణ, నూతిపెళ్లి రాజం, పెద్దిరెడ్డి లక్ష్మణ్, పద్మశాలి జిల్లా నాయకులు సాంబరి శంకర్, మల్లాపూర్ పద్మశాలి గౌరవ



అధ్యక్షులు సిరిపురం రవీందర్, సిరిపురం వసంత్, ధ్యావనపల్లి నర్సయ్య, మోర సతీష్, అంది లక్ష్మీరాజాం, చిప్ప లక్ష్మణ్, చెప్ప భూమయ్య, సిరిపురం లక్ష్మీరాజం, సాంబార్ పశాంత్ పలువురు పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి

రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ



మల్లాపూర్, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ కోరారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మార్కెట్ కమిటీ వద్ద సుమారు రూ.50 లక్షల నిధులు ఉన్నప్పటికీ వాటిని ఇతర మార్కెట్లకు అప్పుగా ఇవ్వడం కంటే స్థానిక మార్కెట్ అభివృద్ధికే వినియోగించాలని సూచించారు. మార్కెట్ ఆవరణలో ఉన్న చెట్లను తొలగించి, గుంతలను పూడ్చి మొరం పోసి మొత్తం స్థలాన్ని లెవలింగ్ చేయాలని కోరారు. గోదాం వెనుక భాగంలో గోడ నిర్మిస్తే రైతులకు మరింత స్థలం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి పంట సీజన్‌లో మార్కెట్‌లో స్థలం సరిపోక రైతులు రోడ్లపైనే పంటను ఆరబోసుకోవాల్సి వస్తోందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మార్కెట్ ఏర్పాటైనప్పటి నుంచి ఉన్న గుంతలను ఇప్పటికీ పూడ్చకపోవడం విచారకరమన్నారు. మార్కెట్‌కు ప్రధాన గేటు నిర్మించడంతో పాటు రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మార్కెట్ ఆవరణను పూర్తిగా చదును చేసి వినియోగానికి అనుకూలంగా మార్చాలని, రైతుల సౌకర్యార్థం మార్కెట్ సమీపంలో బస్ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని మహమ్మద్ రఫీ డిమాండ్ చేశారు.

బీజేపీ యువ మోర్చా జగిత్యాల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పందిరి నాగరాజు ఎన్నిక

మల్లాపూర్ ప్రభాతవార్త:

బీజేపీ యువ మోర్చా బీజేయం జగిత్యాల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పందిరి నాగరాజు ఎన్నికైన సందర్భంగా పార్టీపై నమ్మకంతో, యువతను సంఘటితం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న పందిరి నాగరాజుకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యత అప్పగించడం పట్ల పలువురు నాయకులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పందిరి నాగరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బీజేపీ యువ మోర్చా జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించి, ప్రోత్సాహం అందించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ , తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు , జగిత్యాల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు , బీజేపీ యువ మోర్చా జగిత్యాల్ జిల్లా అధ్య క్షులు ఇట్టేడి శేఖర్ రెడ్డి ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలిపారు. వారి ప్రోత్సాహం, సహకారాన్ని ఎప్పటికీ మరువబోనని, తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జగిత్యాల్ జిల్లాలో యువతను మరింత చైతన్యవంతం చేసి, యువత సమస్యలపై స్పందిస్తూ, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యత లను పెంపొందించే కార్య క్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని ఆయన తెలిపారు.



సిరిసిల్ల లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరి దిలీప్ గౌడ్.



మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలివేరి దిలీప్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా దిలీప్ గౌడ్ మాట్లాడుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వేములవాడ లో రాజ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, రహదారులు, బ్రిడ్జిలు,డ్రైనేజీ,భక్తులకు సౌకర్యాల కల్పన వంటి రంగాల్లో వందల కోట్ల రూపాయల విలువైన పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధికి సుమారు రూ.250 కోట్ల మేర నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని,తాజాగా రూ.99.40 కోట్ల పనులకు కూడా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వేములవాడ ను ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు పట్టణ మౌలిక వసతులను బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని దిలీప్ గౌడ్ అన్నారు.అదేవిధంగా సిరిసిల్ల చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడం, నేతన్నలకు ఉపాధి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతుల సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రజల్లో ఎన్నో ఆశలు ఉన్నాయని తెలిపారు.పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు జరుగుతోందని, సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,సిరిసిల్లలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు నాయకత్వంలో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చిలివేరి దిలీప్ గౌడ్ పిలుపునిచ్చారు.

మెట్‌పల్లి వార్త

ఉత్కంఠ భరితంగా మెట్పల్లి కెమెరా క్లబ్ ఎన్నికలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మెట్పల్లి కెమెరా క్లబ్ అసోసియేషన్ పట్టణ, మండల ఎన్నికలు ఆదివారం ఉత్కంఠభరితంగా సాగాయి. అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కోశాధికారి పదవులకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. సాధారణ ఎన్నికలను తలపించేలా ఓటింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా జోగ జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా అల్లే మనోజ్, ఉపాధ్యక్షుడిగా ఎండీ అజారుద్దీన్, కోశాధికారిగా చిలువరి మహేష్ గౌడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు విజేతలను ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందించారు.

జిల్లా కిసాన్ మోర్చా ఐటీ సెల్ కన్వీనర్‌గా సన్నిత్

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



బిజెపి కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా ఐటీ సెల్ కన్వీనర్‌గా మండలంలోని ఆత్మనగర్ కు చెందిన రావర్తి సన్నిత్ ను నియమించినట్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా సన్నిత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అర్వింద్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి అనూప్‌రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి,మెట్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,జిల్లా లో కిసాన్ మోర్చా బలోపేతానికి కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని,ఐటీ సెల్ ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా మొహమ్మద్ ఖాలిద్ నియామకం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా మెట్ పల్లి పట్టణానికి చెందిన మొహమ్మద్ ఖాలిద్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి మొహమ్మద్ ఖాలిద్ అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు జిల్లా అధ్యక్షులు నందయ్య అప్పగించినట్లు ఖాలిద్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించి, తనపై నమ్మకం ఉంచిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్లకు ఖాలిద్ కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్డి విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదిగాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణా రెడ్డి అన్నారు. అదివారం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లాలో 202526 సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి , ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత ూ బహదూర్ వెంకటరామారెడ్డి చేసిన సేవలు స్మరిస్తూ అందరూ ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి విద్యార్థులకు తోడ్పాటు అందించాలని జిల్లా రెడ్డి సంఘం తరపున పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం పార్టీలకతీతంగా అందరితో కలుపుకొని అభివృద్ధిలో సాగుతుందని ఇంకా అందరి సహకారంతో భవిష్యత్తులో సంఘాన్ని రాష్ట్రంలోనే ఉన్నతంగా నిలబెడతామని హామీ ఇచ్చారు. జిల్లాలో రెడ్డి సామాజికవర్గం ఒక్కతాటి పై నిలబడాలని అన్నారు. జిల్లాలో రెడ్డి సామాజికవర్గం విద్య ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత, మున్సిపల్ కౌన్సిలర్ జ్యోతి, జిల్లా ఉత్తమ సర్పంచ్ అర్పిత రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కూర అంజి రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు పుర్మాని రామ లింగా రెడ్డి, పాతూరి మహేందర్ రెడ్డి, పొన్నాల బాలెడ్డి, రాఘవరెడ్డి, తిరుమల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి నల్ల నాగి రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి రాఘవ రెడ్డి, నరసింహారెడ్డి తిరుపతి రెడ్డి ప్రసాద్ రెడ్డి కమలాకర్ రెడ్డి , ప్రమోద రెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు నాయకులు పట్టణ రెడ్డి సంఘం అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు ప్రతిభను చాటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కల్యాణ లక్షి ్మ గార్డెన్స్‌లో భువన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భువన్ అకాడమీ ప్రతినిధుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి గరుడ హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నల్ల లహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ నల్ల లహరి జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ లహరి మాట్లాడుతూ, పోటీలలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు తెచ్చుకుని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవార్డులు సాధించాలని ఆకాంక్షి ంచారు. ప్రతి ఒక్కరూ చదువులో ముందుకు సాగుతూ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ప్రాజెక్టులు మరియు అవకాశాలను దక్కించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉమేష్ కి డాక్టర్ లహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక, కళాత్మక వేదికలను ఏర్పాటు చేస్తూ విద్యార్థుల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్న భువన్ అకాడమీ నిర్వాహకులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గజ్జెల దేవరాజ్, చేపూరి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అనంతగిరి గ్రామంలో కొలువుదీరిన శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగాపూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ నిర్వాహకులు,గ్రామస్థులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,దేవాలయ చైర్మన్ కోలపురి అనంతగిరి,ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు,ఐ రెడ్డి మహేందర్ రెడ్డి,వెంకటి,అంతగిరి వినయ్ కుమార్,భాగ్యలక్షి ్మ తో పాటు ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి , రాష్ట్ర ప్రభుత్వ విప్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ అన్నారు . కొండా లక్ష్మ ణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా కొండా లక్ష్మ ణ్ బాపూజీ విగ్రహానికి మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ , ప్రభుత్వ విప్ పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కొండా లక్ష్మ ణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఇంటినే తెలంగాణవాదులకు కార్యాలయంగా అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కొండ లక్ష్మ ణ్ ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ యోధుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం, యువత ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పిలుపునిచ్చారు. మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కొండా లక్ష్మ ణ్ బాపూజీ సాహసోపేతంగా పోరాడారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాల్సిందేనన్న సంకల్పంతో కొండా లక్ష్మ ణ్ బాపూజీ తన జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేశారని తెలిపారు. ప్రజాప్రతినిధిగా, మంత్రిగా పదవుల్లో ఉన్నప్పటికీ పదవుల కంటే తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని పార్టీలకు, వర్గాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లడంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయనతో పాటు ఆచార్య జయశంకర్ వంటి మహనీయులు చూపిన మార్గంలో రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్దపీట వేయాలనే లక్ష ్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు .సిరిసిల్ల ప్రాంతంలో చేనేత, పద్మశాలి కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికులు, పద్మశాలీలతో పాటు అన్ని బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి సంక్షేమం కోసం అవసరమైన చర్యలను కొనసాగిస్తామని తెలిపారు..మహాత్మా గాంధీని దేశవ్యాప్తంగా 'బాపూజీ'గా గౌరవించినట్లే తెలంగాణలో కొండా లక్ష్మ ణ్ బాపూజీని అదే గౌరవంతో స్మరించుకుంటున్నామని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి. తిరుపతి రెడ్డి, గోలి వెంకటరమణ, లక్షి ్మనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పెట్రోల్ పోసుకొనిఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ యువకుడు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో తనకు మూడేకరాల మిగులు భూమిని ఇవ్వాలంటూ ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి వినోద్ అనే యువకుడు పాల్పడ్డాడు.అక్కడే ఉన్న జిల్లెల్ల గ్రామస్తులు అతని చేతిలో నుండి పెట్రోల్ డబ్బాను లాక్కొని యువకున్ని అడ్డుకున్నారు.గతంలో తనకు ఉన్న భూమిని జిల్లెల్లలో ఏర్పడిన అగ్రికల్చర్ కాలేజ్ లో భూమిని కోల్పోయమని ఇప్పుడు మిగులు భూమిలో రెండేకారాలు తనకు కేటాయించాలని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ఇక్కడి ప్రభుత్వ భూములును కొలువకుండా అధికారులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.వెంటనే అధికారులు గ్రౌండ్ లెవల్లో ప్రభుత్వ భూములు సర్వే చేసి తనకు రెండేకరాల భూమిని ఇవ్వాలని బాధితులు వినోద్ కోరాడు.



సిరిసిల్ల వార్త

తంగళ్ళపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ బాబు ఆలీ.



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా రాళ్లపేట గాంధీనగర్ కు చెందిన షేక్ బాబు ఆలీ ని నియమిస్తూ నియామక పత్రాన్నిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు రియాజ్ లకు మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ బాబు ఆలీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన బాబు ఆలీని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సత్కరించారు.మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆలీ పేర్కొన్నారు.

పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై ఉత్తమ రీల్స్ పోటీల గడువు పొడిగింపు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త. :

జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై ఉత్తమ రీల్స్, వ్యూస్ పోటీల గడువు తేదీని పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని



వెంకటాపూర్ వద్ద ఉన్న ఫారెస్ట్ అర్బన్ పార్క్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ఉన్న వీటీఏడీఏ పార్క్, నాంపల్లి గుట్టకు సంబంధించిన ఉత్తమ రీల్స్, ఎక్కువ వ్యూస్ వచ్చే వారు ఈ నెల 30వ తేదీ వరకు పంపించాలని సూచించారు. అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందుతుందని తెలిపారు.ఈ పోటీల్లో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారిలో మొదటి బహుమతి రూ.15 వేలు, రెండో బహుమతి రూ.10 వేలు, మూడో బహుమతి రూ.5 వేల చొప్పున ప్రోత్సహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.పైన పేర్కొన్న ప్రాంతాలపై ఉత్తమ రీల్స్ రూపొందించి.. ఎక్కువ వ్యూస్ వచ్చిన రీల్స్ లింక్ ఈ కింది ఫోన్ నెంబర్ 94402 39783కు వాట్స్ ఆప్ చేయగలరని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

17వ పోలీస్ బెటాలియన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మ ణ్ బాపూజీ జయంతి సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి ఛటర్జీ కొండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు.కొండా లక్ష్మ ణ్ బాపూజీ గారు నికార్సైన తెలంగాణ వాది. 1969లో తెలంగాణ మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అన్నారు.తెలంగాణ ప్రజల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాంతం కృషి చేసిన ప్రముఖ ప్రజానాయకుడని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులుపాల్గొన్నారు

జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఉల్లాస్ పరీక్షలు

వంద శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యం

డిఆర్ డివో రఘువరణ్





జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉల్లాస్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రణాళికాబద్ధంగా పూర్తయ్యాయని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరణ్ తెలిపారు. జగిత్యాల మండలం అంబరిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ పరీక్షా కేంద్రాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో సెర్ప్ సీఈఓ ఆదేశాల మేరకు జిల్లాలో 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు వేగవంతం చేశామని వెల్లడించారు. విద్యాశాఖ సమన్వయంతో సెర్ప్ సిబ్బంది,గ్రామ,మండల సమాఖ్యలు,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారుల ఉమ్మడి కృషి ఫలితంగా జిల్లాలోని 386 కేంద్రాల్లో మొత్తం 19,304 మంది అభ్యర్థులు విజయవంతంగా ఈ పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందులో భాగంగా త్వరలోనే ఓపెన్ ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర్,డిపిఎం నాగేశ్వర్ రావు,జిల్లా ఏపిఎం వి.గంగాధర్, మండల ఏపిఎం వి.గంగాధర్, సీసీ సురేష్‌తో పాటు విఓఏలు,గ్రామ సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ముందు తరాలకు ఆదర్శం కావాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలోని మార్కండేయ నగర్ యందు ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం మరియు పద్మశాలి అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ నసమీద్ల వాణి శ్రీనివాస్, తొలి జిల్లా పరిషత్ చైర్పర్సన్ను దావ వసంత సురేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, పోపా జిల్లా ప్రతినిధి అలిశెట్టి బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన నిరాడంబర జీవితం, ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం బాపూజీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పవిత్ర మహేష్, కోఆప్షన్ వీరబత్తిని పద్మజ శ్రీనివాస్,టి పి సి సి సెక్రెటరీ బండ శంకర్, మున్సిపల్ అడ్వకేట్ సిరిపురం మహేందర్, పద్మశాలి పోప సభ్యులు అలిశెట్టి రాజు, దండే గోవర్ధన్, శ్రీధర్, మచ్చ రాజశేఖర్, మరియు పోప సభ్యులు, పద్మశాలి మాజీ అధ్యక్షులు బోగ గంగాధర్, ఉల్లాల గంగాధర్, ఆకుపత్రి శ్రీనివాస్, తాటిపాముల వినోద్, పద్మశాలి ఆడక్ కమిటీ కన్వీనర్ బాల చంద్రశేఖర్, కోకన్వీనర్ వీరబత్తిని అనిల్ కుమార్, కోశాధికారి గంగాధర్, మరియు కార్యవర్గ సభ్యులు పద్మశాలి మహిళా విభాగం డాక్టర్ అంకం అరుణ, అనుమల్ల పద్మావతి, సింగం పద్మ, పద్మశాలి కుల బాంధవులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కండేయ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా పాలనతోనే అభివృద్ధి సాధ్యం

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని ముస్కానిపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.గ్రామంలో నిర్మించిన వీవో భవనం, అంగన్‌వాడీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న చిరుధాన్యాల గోదాం నిర్మాణపనులకు,ఎస్సీ కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ,ఇల్లంతకుంటలో డ్రైనేజి పనులకు భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వ భూములను చెరబట్టిన బీఆర్ఎస్ నేతలు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కుటుంబం ప్రభుత్వ భూములను ఆక్రమించిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. అప్పటి పాలనలో అండదండలతో పలువురు ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడ్డారని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌కుమార్ తదితరులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే రసమయి కూడా అటవీ శాఖకు చెందిన ఐదు ఎకరాల భూమిని ఆక్రమించినట్లు ఆయన పేర్కొన్నారు.సంబంధిత నేతలు ఆక్రమించినట్లు ఆరోపిస్తున్న భూముల్లో కొన్ని రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ఏ పరిధిలో ఉన్నాయని తెలిపారు.నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయవిక్రయాలు చెల్లవని పేర్కొన్నారు.అందుకే బీఆర్ఎస్ నేతలు 22ఏ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు.ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన భూ వ్యవహారాలు వెలుగులోకి వస్తున్నాయని,అక్రమంగా ఉన్నట్లు తేలిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఖాయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరి వెంకటరమణారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,ఏ సి డి పి వో ఉమారాణి,మండల అధికారులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



సర్పంచ్ కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో బాపూజీ జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత, మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో సర్పంచ్ కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం,బహుజనుల హక్కుల కోసం కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు,ఆయన చూపిన ఉద్యమ బాట నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆగునూరి గంగరాజం,పాలకవర్గ సభ్యులు కొక్కుల గణేష్, బొమ్మకంటి గంగాధర్,కూర్మ తిరుపతి,దీకొండ గంగుబాయి,సంకోజి శారద శేఖర్,మాజీ ఎంపిటిసి కర్నే భూమ రెడ్డి,పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిన్నంశెట్టి సదానందం,ఉపాధ్యక్షుడు రాజన్న,కోశాధికారి రమేష్,సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొని బాపూజీ సేవలను స్మరించుకున్నారు.

కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



జిల్లా లోని జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల డివిజన్ల మండలాలకు చెందిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు, కూతుర్లు, కోడళ్ళను ఆదివారం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ కు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వృద్ధుల చట్టం శిక్షలను, వారు తల్లి దండ్రుల నుంచి పొందిన ఆస్తులు తిరిగి వారి పేరిట మార్చే వీలుందని వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రులను పోషణ, రక్షణ బాగోగులు మా భాద్యతేనని అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు.తమకు భోజన సౌకర్యం కల్పించి సమస్యలు పరిష్కరించిన హరి అశోక్ కుమార్ కు ఆ వృద్ధ తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,ప్రతినిధులు పి. సీ. హన్మంత్ రెడ్డి, గౌరిశెట్టి విశ్వనాథము, పూసాల అశోక్ రావ్,వెల్ముల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్ , కండ్ల గంగాధర్, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ కమిషన్ల దందా!

బీజేపీ రూరల్ అధ్యక్షుడిపై ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, దరఖాస్తుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. బీజేపీ రాజన్న సిరిసిల్ల రూరల్ అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్‌పై పలువురు గ్రామస్తులు, స్వపక్ష నాయకులు ఆరోపణలు చేశారు. సీఎంఆర్ఎఫ్ సాయం అందించే ప్రక్రియలో నిరక్ష ్య్ల, డబ్బుల వ్యవహారంపై ఆరోపణలు వెలువడటంతో దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.గ్రామానికి చెందిన జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇప్పిస్తానని చెప్పి పరమేష్ తన నుంచి కొంత మొత్తంలో డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. అయితే పరమేష్ ప్రమేయం లేకుండానే ప్రభుత్వం నుంచి తనకు సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైందని తెలిపారు. తాను ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరినా స్పందించలేదని శ్రీనివాస్ వాపోయారు. నగదు అందజేసే సమయంలో గామా అనిల్ కుమార్ అక్కడే ఉన్నారని తెలిపారు.గామా అనిల్ కుమార్ మాట్లాడుతూ, శ్రీనివాస్ నగదు అందజేసే సమయంలో తాను అక్కడే ఉన్నానని పేర్కొన్నారు. చెక్కు మంజూరులో పరమేష్ ప్రమేయం లేదని తెలిసినప్పటికీ తీసుకున్న నగదును తిరిగి ఇవ్వడం లేదని ఆరోపించారు.మరో బాధితుడు ఎండ్రాల లింగయ్య మాట్లాడుతూ, తన భార్య లలిత ప్రమాదంలో చేయి విరగడంతో చికిత్స కోసం సుమారు రూ.95 వేల వరకు ఖర్చయిందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్



ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేయిస్తామని చెప్పడంతో వైద్య బిల్లులను పరమేష్‌కు అందజేశామని, అయితే ఆరు నెలలు గడిచినా దరఖాస్తును సంబంధిత అధికారులకు సమర్పించలేదని ఆరోపించారు. దీంతో నిర్ణీత గడువు ముగిసి సాయం అందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై బీజేపీ సీనియర్ నాయకుడు ఎండ్రాల కిరణ్ మాట్లాడుతూ, ఇటువంటి ఆరోపణల వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ ప్రతిష్టకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు పారదర్శకంగా వ్యవహరించాలని, సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు, నగదు లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.అయితే, బూరుగుపల్లి పరమేష్ వైపు నుంచి ఈ ఆరోపణలపై పూర్తి వివరణ, సంబంధిత పత్రాలు లేదా అధికారిక విచారణ వివరాలు వెలువడాల్సి ఉంది. ఆరోపణలు నిజమా కాదా అన్నది సంబంధిత అధికారుల విచారణ, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగానే తేలాల్సి ఉంది.

విద్య రంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్

బోయిన్ పల్లి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు రాక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



రన్ విత్ సోల్జర్స్ - రన్ ఫర్ సోల్జర్స్'లో డా. పెరుక రాజు

చందుర్తి ప్రభాతవార్త

ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన 'రన్ విత్ సోల్జర్స్ – రన్ ఫర్ సోల్జర్స్' మారథాన్ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. రక్షణ శాఖకు చెందిన సిబ్బంది, మాజీ సైనికులు, విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మై గిఫ్ట్ రథసారథి. ఆర్మీ అధికారి పెరుక రాజు సైతం పాల్గొన్నారు.5 కి.మీ., 10 కి.మీ., 21 కి.మీ. విభాగాల్లో నిర్వహించిన ఈ మారథాన్‌లో పురుషులతో పాటు మహిళలు సైతం ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పలువురు పాల్గొన్నారు.ఈ మారథాన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ కవి, బహుభాషావేత్త, ఆర్మీ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ డా. పెరుక రాజుతో పాటు ఆయన యూనిట్‌కు చెందిన సైనికులు రమణ, ఉమేష్, లక్ష్మ ణ్, శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు. శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తిని చాటుతూ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసి పతకాలు అందుకున్నారు.డా. పెరుక రాజుతో పాటు చిరంజీవి స్నేహిత్ కూడా



మారథాన్‌లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. చిన్న వయసులోనే శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి, సైనికుల పట్ల గౌరవాన్ని చాటుతూ అతను పరుగులో పాల్గొనడం పలువురి అభి .నందనలు అందుకు న్నారు.ఉదయం 5 గంటలకు జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం 'భారత్ మాతా కీ జై' నినాదాలతో మారథాన్ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం ఆద్యంతం దేశభక్తి, క్రీడాస్ఫూర్తితో వైభవంగా సాగిందిఈ సందర్భంగా డా. పెరుక రాజు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు మనిషిలో ఆత్మవిశ్వాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా సైనికుల పట్ల గౌరవాన్ని, దేశభక్తిని మరింత బలోపేతం చేస్తాయి. సైనికులతో కలిసి పరుగెత్తడం జాతీయ ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక" అని పేర్కొన్నారు.

భాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి వేముల

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండలం మానాల పరిధి తండాల్లో పలువురు మరణించగా వారి భాదిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించి తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మానాల గ్రామానికి చెందిన మెడికల్ శ్రీనివాస్ తల్లి, సర్పంచ్ తండాకు చెందిన మాలోత్ బాసు, రూప్లనాయక్ తండా గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా చందర్ నాయక్, మాజీ సర్పంచ్ భూక్యా రాజు నాయక్ తల్లి, అడ్డబోర్ తండా మాజీ సర్పంచ్ మోహన్ అన్న బాపూరావు, వీరునితండా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగులోత్ వర్జ్య భార్య సుబ్బమ్మ చేందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల అధ్యక్షులు, సర్పంచ్ తిరుపతి నాయక్, మానల సర్పంచ్ శంకర్ గౌడ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, రాజారామ్, నరహరి నాయక్, నరు నాయక్, బడితండా సర్పంచ్ రాందాస్, జూల భూమన్న, మాజీ సర్పంచ్‌లు, అన్ని తండాల గ్రామ శాఖ



అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంగుల కొమురెల్లి

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు గంగుల కొమురెల్లి జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గంగుల కొమురెల్లి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు మర్రిపల్లి సత్య ప్రకాష్, పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ధర్మపురి,ప్రభాతవార్త.

ఆవోపా ధర్మపురి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జక్కు రవీందర్, అధ్యక్షులుగా రంగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జొన్నల వీరేశం, కోశాధికారి అక్కనపల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ముత్యపు, ప్రమేష్, దొంతుల శ్రీధర్, సాధు శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొండ వినయ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆవోపా జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేశుని శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించిన ఇట్టి ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఆవోపా సభ్యులు ఘనంగా నిర్వహించారు

చికిత్స పొందుతూ బాలుడు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త



:ఫోన్ కొనివ్వలేదని మనస్తాపంతో విషపదార్థం తాగిన 14 ఏళ్ల బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజారాంపల్లి తండాకు చెందిన ఇస్లావత్ సాయి గణేష్ నాయక్ (14) సెప్టెంబర్ 17 న తన తండ్రిని ఫోన్ కొనివ్వాలని కోరాడు. తండ్రి మందలించడంతో పాటు ఫోన్ కొనివ్వకపోవడంతో మనస్తాపానికి గురై క్షణికావేశంలో గుర్తుతెలియని విషపదార్థం తాగాడు.వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి నరేష్ నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ బి.సి. రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చందుర్తిలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు.మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు.బలహీన వర్గాల ఆశాజ్యోతి.తెలంగాణ పోరాట యోధులు ఆచార్య కొండ లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మ ణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో. అనంతపల్లె సర్పంచ్ చిలకబాబు మాజీ ప్యాక్ ఛైర్మన్ తిప్పని శ్రీనివాస్. మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్. చందుర్తి ఉపసర్పంచి క్రాంతి వార్డు సభ్యులు హరిబాబు. మల్లయ్య సుధాకర్ పులి మనోహర్. చిలుక దేవరాజం తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

.మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్(దిలీప్) మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అని తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.పద్మశాలి కుల సంఘం అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని గాంధీ చౌరస్తాలో చేసుకోవడం జరిగిందని వారి ఆశయాలను కొనసాగిస్తూ మాజీ కౌన్సిలర్ దిడ్డి రాము చెప్పినట్టు దాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్‌గా ప్రకటించుకోవాల్సి



ఉండే కానీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆ కార్యక్రమం కాస్త ఆలస్యమైందనీ మళ్లీ వచ్చే జయంతి వర్ధంతి లోపే ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని,దానికి ఒక కార్యక్రమం పెట్టుకొని,మళ్లీ వచ్చే జయంతి రోజు అక్కడ అన్ని కార్యక్రమాలు చేసుకుంటామని తెలిపారు.పద్మశాలి కుటుంబ సభ్యులందరూ ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచు రమాదేవి,మాజీ కౌన్సిలర్ దిడ్డి రాము,మాజీ జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం,మాజీ కౌన్సిలర్ బొద్దుల రవీందర్,ఉడుత రమేష్ పద్మశాలి కుటుంబ సభ్యులు తదితరులు

బహుజన పితామహుల ఆశయ సాధనే లక్ష్యం

రాష్ట్ర దళిత సంఘాల నేత మారేపల్లి బిక్షపతి

పేదలకు అండగా నిలుస్తున్న డాక్టర్లు, న్యాయవాదులకు సత్కారం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

బహుజన పితామహుల ఆశయ సాధనే లక్ష్యం అని రాష్ట్ర దళిత సంఘాల నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి అన్నారు. బహుజన పితామహులైన సర్దార్ సర్వాయి పాపన్న, యాదవ కాటమరాజు, పండుగ సాయన్న, వీరనారి చాకలి ఐలమ్మల జయంతోత్సవాలను సెప్టెంబర్ 26న జమ్మికుంటలో ఘనంగా నిర్వహించారు. ఖిబహుజన పరివర్తన వేదికఖి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా.. సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అంకితభావంతో సేవలందిస్తున్న పలువురు డాక్టర్లు, న్యాయవాదుల అభినందన సభను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సభకు మారేపల్లి బిక్షపతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ... బహుజన పితామహుల ఆశయాల సాధనే ధ్యేయంగా ఖిబహుజన పరివర్తన వేదికఖి నిరంతరం పని చేస్తుందని స్పష్టం చేశారు. వారి స్ఫూర్తితో నేటి యువత, మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే గ్రామగ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి, పితామహుల జయంతోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో మరింత ఘనంగా జరుపుకునేలా సమీకరిస్తామన్నారు. భావితరాలకు వారి చరిత్ర తెలిసేలా.. పితామహుల పోరాటాలను, వారి త్యాగాలను ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం మాట్లాడుతూ... బహుజనులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలంటే ఐక్యత



ఎంతో అవసరమన్నారు. విద్యావంతులు, సమాజం పట్ల అవగాహన కలిగిన వారు, ముఖ్యంగా డాక్టర్లు, న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యంతో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఇదే క్రమంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు కింద ఖిదళిత బంధుఖి పథకాన్ని ప్రవేశపెట్టి దళితులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది దళితులు వ్యాపార, ఉపాధి రంగాలు ఎంచుకొని లబ్ధి పొందారని, తద్వారా తమ ఆర్థిక స్థితిగతులను, జీవన ప్రమాణాలను ఎంతో మెరుగుపరుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. బహుజన వర్గాల అభ్యున్నతికి ఇటువంటి మరిన్ని చర్యలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురంజన్, గూడపు సారంగపాణి, ములుగురు సదయ్య, కొత్తూరు రమేష్, మైపాల్ యాదవ్, కనకం తిరుపతి, అందె కుమార్, సరిగొమ్ముల హరిప్రసాద్, వెంకటరమణ, మనోహర్ లతో పాటు పలువురు డాక్టర్లు, న్యాయవాదులు, బహుజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉద్యోగ సేవా రంగంలో జమ్మికుంట పోస్ట్ మాస్టర్ మహేందర్ కు

మహానంది జాతీయ పురస్కారం ప్రధానం..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలుగు వెలుగు సాహితీ వేదిక 2026 ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉద్యోగ సేవా రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జమ్మికుంట పోస్టుమాస్టర్ ఊకంటి మహేందర్ కు మహానంది జాతీయ పురస్కారం ప్రధానం చేశారు.అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులకి జాతీయ స్థాయి పురస్కారం2026 లభించడం అభినందనీయమని తపాలా ఉద్యోగుల సంఘం తెలంగాణ ప్రతినిధులు తెలిపారు.ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, సేవా ప్రయోజనాల పరిరక్షణతో పాటు తపాలా శాఖ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉద్యోగ సేవా రంగంలో అంకితభావంతో పనిచేస్తూ, సహచర ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తున్న ఆయన సేవలను ఈ సందర్భంగా



వారు కొనియాడారు.శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం-తెలుగు వెలుగు సాహితీ వేదిక 2026 సందర్భంగా 27092026న వరంగల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగుల సంఘం తెలంగాణ ప్రతినిధులు, సహచర ఉద్యోగులు శ్రేయోభిలాషులు మహేందర్ కు అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సంక్షేమం తపాలా సేవల అభివృద్ధికి మరింతగా సేవల

దించాలని ఆకాంక్షి ంచారు.ఉద్యోగ సేవలో అంకితభావం సమాజ సేవలో స్ఫూర్తి" అనే నినాదంతో ఆయనకు ఈ జాతీయ పురస్కారం అందుకోవడం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని వారు తెలిపారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

మలాపూర్: ప్రభాత వార్త

.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని కమలాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పద్మశాలి యూత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి బాపూజీకి నివాళులర్పించారు.యూత్ అధ్యక్షుడు ఆడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవినే త్యాగం చేసి తన ఆస్తిని అంకితం చేసిన మహనీయుడు బాపూజీ అని, బీసీల అభివృద్ధికి ఆయన



చేసిన కృషి మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బైరి జనార్దన్, కుల సంఘం అధ్యక్షుడు బైరి దశరథం, యూత్ ప్రధాన కార్యదర్శి మార్గం చైతన్య కుమార్, ఉపాధ్యక్షుడు తుమ్మ రాజేష్, క్యాషియర్ చెనుమల్ల శ్రీకాంత్, సభ్యులు, చేనేత కుల బాంధవులు

హుజూరాబాద్ వార్త



రాష్ట్రస్థాయి ఆథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థి సిరి..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

:జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 10 వ తరగతి విద్య అభ్యసిస్తున్న న్యాల సిరి శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని జేఎన్ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మోడల్ సాధించింది. ఈ సందర్భంగా చిన్నారి న్యాల సిరి ని కళాశాల ప్రధానాచార్యులు రేపాల ఇందిర, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు,గ్రామస్తులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తి ఉత్సాహంతో మరిన్ని పథకాలు సాధించి పాఠశాలకు గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు.



కరాటే పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హన్మకొండ బట్టుపల్లి వద్ద ఇటీవల జరిగిన నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ కియా జపాన్ ఫోటో కం కరాటే అసిస్టెంట్ ఇండియా ఆధ్వర్యంలో హుజురాబాద్ జిఎస్ కేడిఐ కరాటే అకాడమీ విద్యార్థులు పథకాలు సాధించారని కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఈ పోటీలలో ఎస్కే సదుల్లా బాబా స్పారింగ్ లో గోల్డ్ మెడల్, భాను తేజ కటాస్ లో గోల్డ్ మెడల్, సాయి చరణ్ స్పారింగ్ లో గోల్డ్ మెడల్, కటాస్ లో సిల్వర్ మెడల్, హుమేరా తస్లీమ్ కటాస్ లో గోల్డ్ మెడల్, వినూత్న కటాస్ లో గోల్డ్ మెడల్, సాక్షి త్ కటాస్ లో గోల్డ్ మెడల్, హేమ కటాస్ లో గోల్డ్ మెడల్, సాయి కటాస్ లో గోల్డ్ మెడల్, ఎస్.కె గౌసియా కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించిందని ఆయన తెలిపారు. కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన హుజురాబాద్ పిల్లలను పలువురు



అభినందించారు.

బిజెవైఎం ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఖిసేవా సంకల్ప్ అభియాన్ఖి కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిజెవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ... అన్ని దానాల్లో కన్నా రక్త దానం మహాదానమని, సమాజ సేవలో యువత ఎప్పుడూ ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెవైఎం ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి, నాయకులు గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, కన్వీనర్ నరెడ్ల చైతన్య రెడ్డి,

ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ళ పరిపాలనకు నిదర్శనం

సేవా సంకల్ప అభియాన్. .. రక్తదానం శిబిరాన్ని ప్రారంభం చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్.

కరీంనగర్, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘకాలంగా దేశానికి, ప్రజలకు అందిస్తున్న నిరంతర సేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. 25 సంవత్సరాల ప్రజా సేవ పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఖిసేవా సంకల్ప అభియాన్ఖి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభం చేశారు. అనంతరం రక్తదానం చేసిన పలువురు బీజేవైఎం నాయకులకు పండ్ల రసం అందించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... మానవత్వంతో చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా బీజేవైఎం నాయకులు, యువకులు, మోడి అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గత 25 ఏళ్ల పాటు నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తూ... పని చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వం, మార్గనిర్దేశంలో భారతదేశం అన్ని రంగాల్లో ఎంతో ప్రగతిని సాధిస్తుందని తెలిపారు. నరేంద్ర మోడీ తిరుగులేని నాయకుడిగా 25 ఏళ్ళ పాటు ప్రజా సేవ ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా యువత సామాజిక సేవలో



ముందుండాలని పిలుపు నిచ్చారు. మోడీ సేవలను స్ఫూర్తిగా తీస్కోని... రక్తదానంతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ప్రజలకు సేవలందించాలని పిలుపు నిచ్చారు. మోడి ఆశయాలను స్ఫూర్తిగా తీస్కొని బీజేవైఎం నాయకులు ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇలాగే ఎల్లప్పుడు కొనసాగేలా...దేశ ప్రజలకు మరింత సేవ చేసేలా భగవంతుడు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి బాట పట్టిందని... ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధి చేంది... గొప్ప ప్రగతిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి కార్పోరేటర్లు చొప్పరి జయశ్రీ, పొన్నం లక్ష్మీ మొండయ్య, మాసం గణేష్, గాజ రమ శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బీజేపి నాయకులు గుజ్జు శ్రీనివాస్, అవదుర్తి శ్రీనివాస్, చంద్రమోళి, ఆనంద్, శివరాజ్, గాయత్రి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయం "వద్ద కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి జయంతిని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగారు రమేష్. ఉప సర్పంచ్ పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్ మాజీ సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు మాజీ సర్పంచ్ మాధసి సతీష్ పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాయమల్లు వార్డు సభ్యులు గోలి శ్రీనివాస్ గోలి నరేష్ కొంతమ్ మధుకర్ జనగామ అ ఎనగంటి రవి యూత్ అధ్యక్షులు సున్నాయు టెంకం శివరామకృష్ణ దర్శనాల రాజనర్సు దుస్స సది కలువల శామ్ పద్మశాలి కుల సభ్యులు గోలి రమణయ్య బైరి కుమార్ వడ్నాల రమేష్ పాసి కంటి రవి గోలి రంగయ్య గోలి శ్రీకాంత్ గోలికేశవులుదాసరి శీను కాసర్ల శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు

రెండో పెళ్లి చేసుకున్నాడంటూ భార్య ధర్నా

న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ఎదుట ఆందోళన

గొల్లపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన ఆవుల శ్రీనివాస్ తనను కాదని మరో వివాహం చేసుకున్నాడంటూ ఆయన భార్య అనూష ఆదివారం ఆందోళనకు దిగారు. తల్లిదండ్రులతో కలిసి శ్రీనివాస్ ఇంటి ఎదుట ధర్నా చేపట్టి తనకు న్యాయం చేయాలని కోరారు.బాధితురాలి వివరాల ప్రకారం.. గుంజపడుగు గ్రామానికి చెందిన తువ్వ రాజయ్య-పోచవ్వ దంపతుల కుమార్తె అనూష, ఆవుల శ్రీనివాస్‌ను సుమారు ఐదేళ్ల క్రితం ప్రేమించి, ఇరువైపుల పెద్దలను ఒప్పించి సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకున్నారు. అయితే గత ఏడాది నుంచి భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు చోటుచేసుకోవడంతో అనూష గుంజపడుగులోని తన తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు తెలిపా రు.ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు నిర్వహించి, ఇరువురి మధ్య రాజీ కుదిర్చినట్లు అనూష కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఈ నెల 3వ తేదీన శ్రీనివాస్ మరో వివాహం చేసుకున్నాడని అనూష ఆరోపించారు. దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివారం తల్లిదండ్రులతో కలిసి శ్రీనివాస్ ఇంటి ఎదుట ధర్నాకు దిగారు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అనూషతో మాట్లాడారు. ఎస్సై న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆమె ధర్నా విరమించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తనకు న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.





విద్య నేర్చుకోవడానికి వయసు అడ్డంకి కాదు

విద్యకు ప్రతి ఒక్కరూ అర్హులే : సర్పంచ్ ఎలుక అంజనేయులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త : తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఎస్.హెచ్.జీ మహిళా సభ్యులకు నిర్వహించిన అమ్మకు అక్షరమాల-ఉల్లాస్‌పరీక్ష కేంద్రాన్ని రేణికుంట గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ"విద్య నేర్చుకోవడానికి వయసు అడ్డంకి కాదాని విద్యకు ప్రతి ఒక్కరూ అర్హులే" అని అన్నారు. చదువుతో వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు, గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా"అమ్మకు అక్షరమాల - ఉల్లాస్" కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నా రు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు బోయిని శంకరయ్య గోనెల స్వప్న కొర్రి వంశీ, మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ సి.సి చంద్రమోళి సి. ఏలు మేడిశెట్టి శ్రీధర్ ఎలుక లక్ష్మిచెక్కబండి శ్రీలత, ఎస్‌హెచ్‌జీ మహిళా సభ్యులు, పరీక్ష నిర్వాహకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ నేషనల్ అవార్డుకు యువకుడి ఎంపిక

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల శ్రీనివాస్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకి ఎంపిక అయినట్లు హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ఆదివారం అందజేసినట్లు తెలిపారు. దళిత బహుజన ప్రజల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడని కొనియాడారు. నవంబర్ 15న ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సు సందర్భంగా శ్రీనివాస్ కు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు. తనకు అవార్డు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ, తన అవార్డు రావడం కోసం సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ కు, జాతీయ కార్యాలయ కార్యదర్శి హెచ్ విష్ణు కు, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



పెద్దపల్లి వార్త



87వ బూత్‌లో మన్‌కీ బాత్ వీక్షణ

ప్రధాని సందేశాలపై ఆసక్తిబూత్ స్థాయిలో కార్యక్రమం

గోదావరిఖని,ప్రభాత వార్త: లక్ష్మీనగర్ మండలం 87వ బూత్‌లో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ 138వ ఎపిసోడ్‌ను బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి, పార్టీ కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ప్రధాని ప్రస్తావించిన ప్రజా సంబంధిత అంశాలను కార్యకర్తలు ఆసక్తిగా విన్నారు. మన్ కీ బాత్‌లో ప్రధాని చేసిన ప్రసంగాన్ని శ్రద్ధగా వీక్షిస్తూ, అందులోని సందేశాలను కార్యకర్తలు చర్చించుకున్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మన్ కీ బాత్ కన్వీనర్ మాచా విశ్వాస్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మీనర్సయ్య, తాడగొండ నర్సయ్య, ఎల్తూరి సరిత రాజయ్య, శ్రీనివాస్ యాదవ్, బొంగ మహేష్, జక్కుల ప్రవీణ్, బియ్యాల మహేందర్, అరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో సర్పంచ్



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం హరిపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఆదివారం"అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా గ్రామ స్వయం సహాయక సంఘాల సభ్యులకు నిర్వహించిన పరీక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణను సర్పంచ్ పరిశీలించారు. మహిళలు విద్యపై ఆసక్తి చూపడం అభినందనీయమని వారు అన్నారు మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు అమ్మకు అక్షరమాల" వంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు నూనె పద్మ, సంధ్య, వివోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఓదెల మండల కేంద్రంలో స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మచారి, మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు క్యాతం శ్రీనివాస్, క్యాతం మల్లేశం, కొంపెల్లి సతీష్, క్యాతం రాజేంద్రప్రసాద్, సదానందం, సత్యనారాయణ, లింగమూర్తి, వడ్డేపల్లి పరంధాములు, శ్రీరాముల మల్లేశం, తాటికొండ సత్యం, వంగరి చందు, సింగని రాజేందర్, బూర రామచంద్రం, ఆడెపు రవి, అరూకాల సదానందం తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ సారధి, స్వరాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న నిబద్ధత గల రాజకీయవేత్త ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నేతన్న విగ్రహం వద్ద కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొండా లక్ష్మ ణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన రాజకీయ పదవులను సైతం త్యాగం చేసి, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.తెలంగాణ సమాజానికి, యువతకు కొండా లక్ష్మ ణ్ బాపూజీ త్యాగం, పోరాట స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దండె రాజయ్య, మాజీ అధ్యక్షులు కొక్కుల ఇస్తారి,సామల రాజన్న, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, పవర్లూం సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్నం మునీందర్, కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణహరి, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు అనుమండ్ల మహేష్, ప్రధాన



కార్యదర్శి గుండేటి వెంకటరమణ, ముఖ్య సలహాదారులు మంచికట్ల మల్లేశ్, నాయకులు క్యాతం పురుషోత్తం, దండె లింగన్న, మంచికట్ల విఠల్, జక్కని మల్లేశం, దూస రమేష్, ఒల్లాల నగేష్, తౌటు కృష్ణహరి, దండె మధు, ఎలిగేటి సురేష్, మారంపెల్లి నాగభూషణం, దూస శంకరయ్య, దండె సత్యానందం, చెట్టిపెల్లి శ్రీనివాస్, దూస రాము, ఒల్లాల జగన్, కొక్కుల రామ్మోహన్,అనుమల్ల లక్ష్మీ ్మరాజం, కొక్కుల దేవయ్య, దండె రమ రవీందర్, దేవసాని మల్లేశం, సిరిపురం జనార్దన్, కస్తూరి చంద్రమోళి, పోరండ్ల నితీష్, సిరిపురం తిరుపతి,కళ్యాణపు శ్రీనివాస్, కస్తూరి వెంకటసాయి, దండె సురేష్, ఎలిగేటి నందం,ఆడెపు గంగరాజు, గుండ నర్సయ్య, ఆడిగొప్పుల రాజేశం, సామల శ్రీకాంత్,దూస రాజు, పద్మశాలి సంఘం అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో ఉల్లాస్ వయోజన విద్య పరీక్ష

చొప్పదండి,ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం చదువురాని మహిళలకు అక్షర వికాసం ప్రోగ్రామ్ ద్వారా చదువు నేర్పించారు. ఈరోజు గ్రామ సర్పంచ్ ల అధ్యక్షతనా ఉల్లాస్ వయోజన విద్య పరీక్ష నిర్వహించారు. అన్ని గ్రామాలలో 665 మహిళలు ఉల్లాస్ పరీక్ష రాయడం జరిగింది. ఆర్నకొండ పరీక్ష కేంద్రం కు స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ హాజరు అయ్యారు. మండల ఏపీఎం వాణిశ్రీ సి.సి.లు వి. ఓ. ఏ లు గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

వరంగల్ విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణ చేయాలి

మల్యాల ,ప్రభాతవార్త; మల్యాల లో మండల, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా, బ్లాక్ చౌరస్తా వద్ద బాపూజీ విగ్రహానికి, పద్మశాలి కళ్యాణ మండపంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కొండా చేసిన సేవలను గుర్తించి వరంగల్ లో నిర్మించ నున్న విమానాశ్రయానికి కొండా లక్ష్మ ణ్ నామకరణ చేయాలని పలువురు కోరారు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.పద్మశాలి సమాజ అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి అందించిన సేవలను కొనియాడారు.చేనేత రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు,బాపూజీ ఆశయ సాధనకు పద్మశాలి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ముల్క మల్లయ్య ,పట్టణ అధ్యక్షులు బోడ గోవర్ధన్ తో పాటు పలువురు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు,





మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు ఉల్లాస్

చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు

చొప్పదండి,ప్రభాతవార్త: పురపాలక సంఘం చొప్పదండి పట్టణంలో నిరక్షరాస్యులుగా ఉన్న స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యుల మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దెందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో మహిళలకు ఉల్లాస్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షలో భాగంగా పట్టణంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో కలిపి 2264 మంది మహిళలలు పరీక్షకు హాజరై పరీక్ష రాయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఓవరాల్ సూపర్వైజింగ్ ఆఫీసర్ అనిత, సూపర్వైజింగ్ ఆఫీసర్లు రవీందర్, లక్ష్మ ణ్, కొమురయ్య, రంజిత్, లలిత, రమాదేవి ,ధరమ్ సింగ్, మెప్మా ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ శ్రీనివాస్‌కు స్వర్ణఖం కనంతో సత్కారం

చొప్పదండి,ప్రభాతవార్త: వరంగల్ లో జరిగిన తెలుగు వెలుగు, సాహితీ వేదిక, శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ఆధ్వర్యం లో పదవి విరమణ పొందిన చొప్పదండి మండలం ఎదురుగట్ట గ్రామానికి చెందిన చిలుక శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మేరకు శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న సమయంలో భిక్షాటన చేస్తున్న అబ్బాయిని బిక్షాటన మాన్పించి చదువుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసి చదివిస్తుండడంతో సంస్థ గుర్తించి శ్రీనివాసును సన్మానించి సత్కరించింది. డాక్టర్ వనపర్తి పద్మావతి, డాక్టర్ విప్పనపల్లి భాస్కరాచారి, వేములవాడ రాధిక, కాసుల కిరణ్ కుమార్, పోలిశెట్టి విష్ణువర్ధన్, డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య, సినీనటి నూపూరి ముఖర్జీ, ఆర్ఎస్ ఎస్ నంద, శ్రీనివాసును స్వర్ణఖంకనంతో పాటు ప్రశంస పత్రం తో ఘనంగా సన్మానించినారు.



చొప్పదండి వార్త





లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ఆర్నకొండలో ఘన నివాళులు

చొప్పదండిప్రభాతవార్త; ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ సారధి, స్వరాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న నిబద్ధత గల రాజకీయవేత్త ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలను చొప్పదండి పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం వద్ద కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ, కొండా లక్ష్మ ణ్ బాపూజీ గారు స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన రాజకీయ పదవులను సైతం త్యాగం చేసి, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.తెలంగాణ సమాజానికి, యువతకు కొండా లక్ష్మ ణ్ బాపూజీ త్యాగం, పోరాట స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిందం రాయమల్లు, ఎనగందుల కృష్ణ వేణు, గౌడ ఆనంద్, ఎనగందుల వెంకటేశం, దూస భూమయ్య, దూస రవీందర్, చిందం శ్రీనివాస్, ఎన్నం శంకరయ్య, సాదుల కనకయ్య, చిందం మల్లేశం, దూస సతీష్ కుమార్, స్వర్గం వంశీ, మచ్చ ప్రభాకర్, ఎన్నం కర్ణాకర్, భీమనాథుని మల్లేష్, దూస చిరంజీవి, ఎన్నం రవి, దూస చంద్రమోళి, మంచికట్ల మల్లేశం, దూస రమేష్, చిందం రాజేశం, దూస శ్రీనివాస్, సుంకనపెల్లి రాజేశం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమంలో బాపూజీది క్రియాశీలక పాత్ర

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీది క్రియాశీలక పాత్ర పోషించారని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఒలుగోత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, ఎ ఇ నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ పి. మహేష్, జూనియర్ సహాయకులు లలిత, వార్డు ఆఫీసర్ జ్యోతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 29వ తేదీన మండల ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

చొప్పదండి,ప్రభాతవార్త: ఈనెల 29 వ తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానంలో మండల స్థాయి ఎస్జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తామని మండల యస్.జిఎఫ్ చైర్మన్, మండల విద్యాధికారి కే జ్యోతి తెలిపారు. ఈనెల 29వ తేదీన (ఉదయం 9గం) బాలురు, బాలికలకు (అండర్ 14 ఇయర్స్, అండర్ 17 ఇయర్స్)విభాగంలో అథ్లెటిక్స్ 100మీ, 200మీ, 400మీ, 800మీ,1500మీ పరుగు పోటీలు, షాట్ పుట్, డిస్కస్‌త్రో లో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడల్లో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొను టకు అవకాశం ఉందన్నారు. మిగతా వివరాల కొరకు మండల ఎస్జీఎఫ్ సెక్రటరీ జడ్.పి. హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి ఫిజికల్ డైరెక్టర్ కృష్ణను సంప్రదించాలని తెలిపారు.

చెక్కపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సమావేశం

సిరిసిల్ల సభకు భారీగా తరలిరావాలని పిలుపు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎడపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనలో భాగంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్పంచ్ అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కాదాసు అనిల్, పీఏసీఎస్ డైరెక్టర్ నల్ల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ అడ్డిక జైపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తలారి సురేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు వాసాల రాజేందర్, కాసార వేణి, పుల్లయ్య, చొప్పరి రాములు, మంచాల రామస్వామి, మెతుకు నారాయణ, సింగారపు నరేష్, బొడిగె తిరుపతి, వంగ హరిదాస్, బట్టు ఆంజనేయులు, చందనం శ్రీనివాస్, ఎడపల్లి విష్ణు, చొప్పరి నరేష్, ఎడపల్లి గంగరాజు, సింగారపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్ అర్పితకు ఘన సత్కారం

మల్లారం సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డికి రెడ్డి సంక్షేమ సంఘం అభినందనలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా అవార్డు పొందిన వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డిని ఆదివారం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. శ్రీ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో అర్పిత వీరారెడ్డిని శాలువాతో సత్కరించారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆమె అందిస్తున్న సేవలను సంఘం బాధ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్



అరుణా రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపారెడ్డి, సింగిల్ విండో చైర్‌పర్సన్ వన్నెల మమత, మున్సిపల్ కౌన్సిలర్ జ్యోతి, మాజీ అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, కోర్ కమిటీ సభ్యులు పుర్మాని రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, బాధ్యులు రాఘవరెడ్డి, తిరుమలరెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రమోదారెడ్డి, నీలిమారెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ సాక్షరత ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో సెర్ప్ ఐకెపి ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల పరీక్ష మహిళా సంఘం సభ్యులకు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గడ్డం పవన్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన మహిళ సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఇది అని అన్నారు. 92 శాతం మంది హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పరిశీలకులుగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాణిక్ రెడ్డి కేంద్రాలను



సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు పరశురాములు మల్లయ్య పురుషోత్తం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

చందుర్తిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

అంబేద్కర్ ను అవమానపరిచిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి సెప్టెంబర్ 27: ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం వేములవాడ డివిజన్ అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సంఘం నాయకులు రాస్తారోకో, ధర్నా చేపట్టారు.చందుర్తి మండలంలో ఓ రాజకీయ పార్టీ నాయకుడు అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆడియో వైరల్ కావడం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం, దళిత సంఘాల నాయకులు చందుర్తి మండల కేంద్రంలోని కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళితుల యొక్క మనోభావాలు దెబ్బతినే వాక్యలపై చట్టరిత్య ఏస్సీ ,ఎస్ టీ అట్రాసిటీ కేసు



నమోదు చేసి వెంటనే రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న చందుర్తి ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై రమేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బత్తుల కమలాకర్, డవ్వుల అశోక్, నీరటి శ్రీనివాస్, రాములు, రమేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ రేసులో కొమురయ్య ప్రతిభ

చందుర్తి ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఆదివారం జరిగిన హాఫ్ మారథన్ రన్నింగ్ రేస్ లో చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల కొమురయ్య మెడల్ సాధించారు. కరీంనగర్ రన్నర్స్ అండ్ సైకిలిస్ట్స్ ఆధ్వర్యంలో ఐ వి వై హైస్కూల్, సిద్ధార్థ గ్రూప్ అప్ స్కూల్స్, తేజస్ డిఫెన్సె అకాడమీ స్పాన్సర్షిప్ లో ఆదివారం కరీంనగర్ లో జరిగిన హాఫ్ మారథన్ (21 కి మీ) రన్ రేస్ లో పాల్గొన్న కొమురయ్య 1 గంట 51 నిమిషాల్లో 21 కిలోమీటర్ల రన్నింగ్ పూర్తి చేసి మెడల్ పొందారు. అంతేకాకుండా ఏజ్ గ్రూప్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను అవార్డు అందుకున్నారు. కొమురయ్య మెడల్ పొందడం ఇది మూడో సారి కావడం మరో విశేషం.2024,2025. 2026 సంవత్సరాల్లో వరుసగా మెడల్ సాధించారు. మెడల్ సాధించిన కొమురయ్యను మండల ప్రజలు అభినందించారు.



వేములవాడ వార్త

దయ్యాల కొమురయ్య కు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉపాధ్యక్షులుగా ఇటీవల నియామకమైన దయ్యాల కొమురయ్య కు ఘన సన్మానం విలాసాగర్ గ్రామస్తులు నిర్వహించారు . బొప్ప శేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాతం నరేష్ లను కూడా సన్మానించారు. జే ఏ సి బలోపేతానికి ,ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల అనిల్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎయిర్ పోర్టు కు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

తెలంగాణ రాష్ట్ర గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్



తెలంగాణ రాష్ట్రంలో లోని వరంగల్ ఎయిర్ పోర్ట్ కు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల ఆశాజ్యోతి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న చేసిన పోరాటం మహోన్నతమైనది అని అన్నారు. మహోన్నత పోరాట యోధుడి పేరు తప్పకుండా ప్రభుత్వం ఆలోచించి పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం ను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర నాయకులు నాగుల సాంబయ్య గౌడ్,గణేష్ గౌడ్,మల్లేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములో అక్రమంగా చదును చేసుకుంటున్న పలువురు రైతులు

అక్రమంగా కెనాల్ కాల్వ భూమిని స్వాధీనం చేసుకొని చదును చేసుకుంటున్న వైనం

తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో పలువురు రైతులు కెనాల్ కాల్వ యొక్క ప్రభుత్వ భూమిని అక్రమంగా చదును చేసుకొని వ్యవసాయ పొలాలుగా మారుస్తున్నారని పలువురు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు దేశాయిపల్లి గ్రామంలో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తక్షణమే ప్రభుత్వ భూములను ఆక్రమించి చదును చేసుకుంటున్నా రైతులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఆర్డిఓ మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో తక్షణమే సర్వే నిర్వహించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ విలేకరులకు తెలిపారు.

రామగిరిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో రామగిరి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు అనేక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్న బాపూజీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా మంత్రి పదవికి రాజీనామా చేసి తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు.చేనేత రంగ అభివృద్ధికి, పద్మశాలి సమాజ అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ విశేష కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. చేనేత కార్మికుల ఆర్థిక పరిస్థితుల మెరుగుదల, వారి హక్కుల పరిరక్షణ కోసం అండగా నిలిచారని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాలకు



విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కల్పించాలనే లక్ష్యంతో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ చేనేత రంగ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి, సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలుపాక సత్తయ్య, మండల గౌరవ అధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మండల అధ్యక్షులు బండారి సదానందం, మండల ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి, వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, గౌడ వైష్ణవి, కట్టెకోల సంపత్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బస్సులు తగ్గించి చార్జీలు పెంచుతున్న కాంగ్రెస్ సర్కార్

మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేస్తున్న ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:

మహాలక్ష్మి మ పథకం పేరుతో మహిళా లోకాన్ని మోసం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తయారైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆదివారం మంథని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేను మోసం, దగా అని, వాళ్లు అధికారంలోకి రాకముందు ఒకరకంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రకంగా ఉంటారనేది స్పష్టంగా కన్పిస్తోందన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కువగా మోసపోయింది మహిళలు, ఆర్టీసీ ఉద్యోగులు, ఆటో కార్మికులేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. మహాలక్ష్మి మ పథకం పెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితమని చెప్పారని, ఈనాడు ఈ పథకాన్ని సక్రమంగా నడిపించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మహాలక్ష్మి మ అని గొప్ప పేరు పెట్టి బస్సులను తగ్గించి ఎక్స్‌ప్రెస్‌లను తీసివేసి వాటికి డీలక్స్ అని పేరు రాసి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్, మియా పూర్ బస్సును రద్దు చేసి కేవలం సిద్దిపేట వరకు నడిపిస్తున్నారని, ఆ బస్సు సిద్దిపేట నుంచి కరీంనగర్ వరకు మూడు ట్రిప్పులు కొట్టి మంథనికి వస్తుందన్నారు. ఇప్పటి వరకు మంథని నుంచి సిద్దిపేటకు బస్సును ప్రత్యేకంగా నడిపించిన దాఖలాలు లేవని, అది ఎవరికి అవసరం లేదన్నారు. కానీ కొత్తగా సిద్దిపేటకు బస్సు నడిపించడం వెనుక పెద్ద కుట్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈనాడు మంథని నుంచి కరీంనగర్ వరకు సమయానికి బస్సులు నడిపించడం లేదని, భద్రాచలం వరకు ఎక్స్‌ప్రెస్ నడిపించే వారని, దానిని లగ్జరీగా మార్చి అక్కడకు



మహిళలకు వెళ్లకుండా చేశారన్నారు. మహిళల కోసం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఆ బడ్జెట్ కేటాయించకుండా ఈ బడ్జెట్ మీరే తీసుకురావాలంటూ డీఎంలు కండక్టర్‌పై ఒత్తిడి తీసుకువస్తున్నారని, దీంతో మహిళలను తగ్గించి మగవాళ్లను బస్సుల్లో ఎక్కించుకుని ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఫ్రీబస్ పెట్టి కండక్టర్‌లను ఎక్కువ వసూలు చేయమంటే ఎలా చేస్తారో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. కండక్టర్‌లను ఎక్కువ డబ్బులు తీసుకురావాలని, డ్రైవర్‌లను మైలేజీ రావాలంటూ వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంథని డిపోలో 360మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 190మంది మాత్రమే ఉన్నారని, దీంతో మహిళా ఉద్యోగులు రాత్రి పది గంటల వరకు డ్యూటీ చేసి ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. మంథని ఆర్టీసీబస్టాండ్ దుస్థితి గురించి చెప్తే మంత్రి హుటాహుటీన వచ్చి ఓ పెద్ద ఫౌండేషన్ వేసి వెళ్లిపోయాడే తప్ప ఇక్కడ ఏ మార్పు జరుగడం లేదన్నారు.మహాలక్ష్మి మ పథకం ద్వారా హైదరాబాద్, మియాపూర్ దిల్‌సుఖ్‌నగర్‌కు ఎక్స్‌ప్రెస్‌లు నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్లర్‌లను ఇబ్బంది పెట్టే డీఎంకు పనిస్మెంట్ తప్పదని, ప్రజలకు ఆర్టీసీ బస్సులు లేకుండా చేసి ఇబ్బందిపెడితే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా హైదరాబాద్, భద్రచలం ఎక్స్‌ప్రెస్‌లు నడింపించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

త్వరలో పుట్ట మధు ఫామ్ హౌస్ ను ముట్టడిస్తాం

దోచుకున్న భూములను దళితులకు పంచే బాధ్యత కాంగ్రెస్ పార్టీది

మంథని ప్రభాతవార్త:

టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అక్రమంగా సంపాదించిన భూములను తిరిగి దళితులకు పేదలకు పంచే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యచరణ తీసుకుంటుందని అదేవిధంగా త్వరలో వెంకటాపూర్ ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,మున్సిపల్ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ మాట్లాడారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పైన అనుచిత వైఖ్యాలు చేస్తే సహించబోమని గత పది సంవత్సరాల కాలంలో ఎంత దోచుకున్నావో ప్రజలందరూ గమనించారని అన్నారు. వెంకటాపూర్ గ్రామంలో ఎన్ని ఎకరాల భూములు సంపాదించుకున్నావో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.10 సంవత్సరాల కాలంలో దళితుల భూములను తక్కువ ధరకు గుంజుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నావని ఆరోపించారు. మా నాయకుడు శ్రీధర్ బాబు భూములు ఎక్కడ ఉన్నాయో ఏందో అనేది కూడా మన నాయకులకు తెలవదన్నారు. వారు భూములు పంచే వ్యక్తిగా ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నారని, వారికి ప్రజల



బాగోగులు తప్ప ఎలాంటి కబ్జాలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మహనీయులకు పెద్దపీట వేసిందని వారి జయంతి వర్ధంతులకు సంబంధించి ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం వారికి ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు . రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి ప్రజల ముందుకు వెళ్దామని నాయకులు తెలిపారు .మా నాయకులు శ్రీధర్ బాబు వారి స్వంత ఖర్చులతో పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వారికి భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో స్టడీ మెటీరియల్ అందజేయడం, కోచింగ్ సెంటర్లో అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంతని సత్యం, ఎరుకల ప్రవీణ్ తో పాటు సర్పంచులు,కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంథని వార్త



కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం



బీఆర్ఎస్ - టిబీజీకేఎస్ పిలుపు

రామగిరి ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీశాసనసభ్యుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ సమాజం కోసం, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన నిజాయితీ, నిబద్ధత, ప్రజాసేవా భావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిబీజీకేఎస్ ఆర్జీ3 !! ఏపీఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు శంకేసి రవీందర్, టిబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్, సీహెచ్‌పీ ఇన్‌చార్జ్ బుద్దే ఉదయ్, పోల్ దాసరి సాయికుమార్, కొండ వేన వెంకటేష్, గద్దల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అక్షరాస్యత కోసం ఉల్లాస్ కార్యక్రమం



మంథని రూరల్ ప్రభాతవార్త:

మండలంలోని కన్నాల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్వయం సహాయక సంఘాల మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహించారు.మహిళా సంఘాల్లోని ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యురాలిగా ఉన్నప్పుడే సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు.ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా మారాలని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో సీఏ కోమలత, మహిళా సంఘ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

డిప్యూటీ తాసిల్దార్ యజ్ఞం పట్ల మానస

రామగిరి ప్రభాతవార్త తెలంగాణ ఉద్యమ నేత స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయమని రామగిరి మండల డిప్యూటీ తాసిల్దార్ యజ్ఞం పట్ల మానస అన్నారు. ఆదివారం రామగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యా ఉపాధి సామాజిక గౌరవం కల్పించాలనే లక్ష్యంతో తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం ఉద్యమం నుంచి ప్రత్యేకతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు అనేక ప్రజా పోరాటాల్లో కీలకపాత్ర పోషించిన మహనీయుడిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, శివ, రజిత, వరలక్ష్మి మ, తదితరులు పాల్గొన్నారు.

తంగెళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి అండగా నిలిచిన టెన్త్ క్లాస్ మిత్రులు

రూ.50 వేల ఆర్థిక సాయం అందజేత

ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి ఆయనతో చదువుకున్న పదవ తరగతి మిత్రులు అండగా నిలిచారు.ఇటీవల అనారోగ్యంతో మరణించిన చక్రపాణికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198384 బ్యాచ్ లో చక్రపాణితో కలిసి పదవ తరగతి చదివిన మిత్రులు మానవతా దృక్పథంతో సహాయం చేయాలని సంకల్పించారు.ఇందులో భాగంగా గంధం రాజయ్య, పుప్పాల శ్రీనివాసరావు, సింహరాజు రాధాకిషన్, వైద్య వెంకటేశ్వర్లు, గంద్ర రాజేందర్ రావు, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తోడేటి మల్లేశం, లక్ష్మణ్ కుమార్, బద్దెనపల్లి లచ్చన్న, గుర్రం జనార్ధన్, బద్రి రవీందర్, గుంత సదాశివ్, గుంత శ్రీనివాస్, తోడేటి మురళి, సింహరాజు శ్రీనివాస్, గుర్రం శంకరయ్య, జైన రాజు, సాన మారుతి, నందయ్య, గుర్రం నంది రెడ్డి, దేవిరాజ మల్లయ్య తో పాటు మొత్తం 21 మంది మిత్రులు తమ వంతుగా విరాళాలు సేకరించిన రూ.50



వేల నగదును ఆదివారం గొడిశెలపేట గ్రామానికి వెళ్లి చక్రపాణి భార్య, కుమార్తెలకు తోడేటి మురళి, వైద్య వెంకటేశ్వర్లు, గుర్రం నంది రెడ్డి, గంద్ర రాజేందర్ రావు, సింహరాజు శ్రీనివాస్ తదితర మిత్ర బృంద సభ్యులు అందజేశారు. అనంతరం చక్రపాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

పద్మశాలి సంఘం నాయకులు చౌటపల్లి తిరుపతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న నూతన ఎయిర్‌పోర్టుకు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలి దశ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని పద్మశాలి సంఘం నాయకులు చౌటపల్లి తిరుపతి డిమాండ్ చేశారు.1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపిన బాపూజీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.తెలంగాణ సమాజం కోసం జీవితాంతం పోరాడిన ఆయన



సేవలకు గుర్తింపుగా, వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న నూతన ఎయిర్‌పోర్టుకు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఎయిర్‌పోర్ట్ గా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చౌటపల్లి తిరుపతి కోరారు.బాపూజీ ఆశయాలు, త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ఆయన పేరును వరంగల్ ఎయిర్‌పోర్టుకు పెట్టడం సముచిత గౌరవంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఎలేటి లింగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు యాగదిరి బాబు ఆయనకు నియామక ఉత్తర్వులను అందజేశారు.గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ అభివృద్ధికి అందించిన సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.స్వయంగా రైతు కుటుంబానికి చెందిన లింగారెడ్డి, జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులు ఆకాంక్షి ంచారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,



పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేయాలని నమ్మించారు.లింగారెడ్డి నియామకంపై పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ బలోపేతానికి, రైతాంగ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

సరిహద్దుల్లో రంజిత సాహసం

సర్కారు బడిలో చదివి.. బీఎస్ఎఫ్‌లో కొలువు.. అన్న

బాటలోనే చెల్లెలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేటకు చెందిన సుద్దమల్ల రంజిత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో ఉద్యోగం సాధించి దేశ రక్షణలో భాగస్వామ్యమవుతోంది. అంతర్జాతీయ కూతుర్ల దినోత్సవం సందర్భంగా రంజిత విజయ ప్రస్థానం ప్రత్యేకంగా నిలుస్తోంది. పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ దేశ భద్రతకు సేవలందిస్తోంది.హనుమాజీపేటకు చెందిన సుద్దమల్ల ఆనందం, లక్ష్మి దంపతుల చిన్న కుమార్తె రంజిత. ఆమెతో పాటు అన్న రాకేష్ కూడా స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తి చేశారు. రాకేష్ ఇప్పటికే బీఎస్ఎఫ్‌లో ఎంపికై సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా, అన్నను స్ఫూర్తిగా తీసుకున్న రంజిత కూడా దేశ సేవలోకి అడుగుపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది.డిగ్రీ పూర్తయిన అనంతరం హైదరాబాద్‌లో ఉంటూ కఠినంగా సాధన చేసింది. తెల్లవారుజామునే పరుగు, వ్యాయామాలతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమై పట్టుదలతో బీఎస్ఎఫ్ ఉద్యోగాన్ని సాధించింది. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ప్రస్తుతం సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వహిస్తోంది.తమ ఇద్దరు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివి దేశ రక్షణ రంగంలో సేవలందించడం తమకు



ఎంతో గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. రంజిత విజయంతో హనుమాజీపేట గ్రామంలోనూ సంతోషం నెలకొంది. లక్ష్యంపై పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని రంజిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తినిస్తోంది.

ధర్మపురి వార్త

ఆపదలో అండగా నిలిచిన లింగాపూర్ పాలకవర్గం



పెగడపల్లి, ప్రభాతవార్త:

లింగాపూర్ గ్రామ పంచాయతీ పంప్ ఆపరేటర్ లెక్కల సుదయ్య గుండెపోటుతో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో ఆయన కుటుంబానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం అండగా నిలిచింది. దహన సంస్కారాల కోసం సర్పంచ్ కాశెట్టి వీరేశం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.అలాగే ఆదివారం నిర్వహించిన పెద్దకర్మ సందర్భంగా 10 మంది పాలకవర్గ సభ్యులు కలిసి మరో రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశెట్టి వీరేశం మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు పాలకవర్గం ఒక కుటుంబంలా స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని అన్నారు. కష్టకాలంలో తోడుగా ఉండటం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా

కన్వీనర్‌గా సుంకం ప్రశాంత్

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండలానికి చెందిన సుంకం ప్రశాంత్‌ను బీజేపీ జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ సిద్ధాంతాలు మరియు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రశాంత్ చేసిన కృషిని గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు నాయకులు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు ప్రశాంత్ కృషి చేయాలని కోరారు ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించినందుకు పార్టీ బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల్ సంఘం అధ్యక్షులు బండారి మహేష్, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు బుదారపు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు చెట్ పెల్లి రజనర్సు న్యాయసలహాదారులు మామిడాల శ్రీకాంత్ కుమార్, బలపెల్లి లక్ష్మణ్, బుదరపు ఇస్తారి, లక్ష్మణ్‌నాయకులు, సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కాళేశ్వరం నీళ్లు చుక్క కూడా రాలేదు

ధరణి పేరుతో గత పదేళ్లలో భూదోపిడీ.. రైతుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం కృషి

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క కూడా రాలేదని, ఒకవేళ కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సవాల్ విసిరారు. ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్‌లో ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 137వ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించారు. ముందుగా టీవీ 9, సిటీకేబుల్ పాత్రికేయుడు టికె రమేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ధరణి పేరుతో గత పదేళ్లలో భూదోపిడీ జరిగిందని, ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికి తప్ప ఎవరికీ మేలు జరిగిందని ప్రశ్నించారు. పేదల భూములు గల్లంతయ్యాయని అన్నారు. 22ఎ పై రాద్ధాంతం చేసిన బి ఆర్ ఎస్ నేతల ఆస్తులు బయటపడుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. బినామీ పేర్లతో కేసీఆర్ కుటుంబానికి ఇంకా ఎన్ని వేల కోట్ల ఆస్తులు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. 22ఎ పరిధిలో ఉన్నది 3 లక్షల 76 వేల ఎకరాలు మాత్రమేనని.. కోటి ఎకరాలంటూ హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం



ఉన్నందున వర్షాలపై ప్రభావం ఉంటుందని, ఖరీఫ్‌లో అవసరాల మేరకు రెండు తడులకు ఎస్సారెస్పీ నీరు అందించి పంటలను కాపాడతామని హామీ ఇచ్చారు. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: తెలంగాణ సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మ ణ్ బాపూజీ అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మ ణ్ బాపూజీ దేశానికి, తెలంగా ణకు చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన దశాబ్దాల పాటు అలుపెరగని కృషి చేశారని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇల్లు, ఆస్తులను సైతం అంకితం చేశారని కొనియాడారు. కొండా లక్ష్మ ణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27న ప్రస్తుత కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గ్రామంలో జన్మించారని సీపీ తెలిపారు. 1952లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన ఆయన, అనంతరం 1967, 1972 సంవత్సరాల్లో భువనగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని పేర్కొన్నారు. 1957 నుంచి 1960 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించిన కొండా లక్ష్మ ణ్ బాపూజీ, అనంతరం



దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమలశాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా సేవలందించారని తెలిపారు. 1969లో జరిగిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొండా లక్ష్మ ణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని సీపీ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తూ ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టడంతో పాటు, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కూడా సత్యాగ్రహం నిర్వహించారని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన ప్రదర్శించిన పోరాట పటిమ, త్యాగం, నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశసేవకు, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఆర్ఐ మల్లేశం, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ సేవలు చిరస్మరణీయం

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

కొండ లక్ష్మ ణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ 111వ జయంతి వేడుకల సందర్భంగా మెట్పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, మున్సిపల్ పాలకవర్గం సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ధ్యావనపెల్లి రాజారాం లు పాత బస్టాండ్ లో గల బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మ ణ్ బాపూజీ అని అన్నారు. కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం మాట్లాడుతూ వెట్టి చాకిరీ, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన బాపూజీ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో సంకు ఆనంద్, గుంటుక గౌతమ్, భీమనాతి సత్యనారాయణ, మర్రి సహదేవ్, ధర్మపురి వేణుగోపాల్, ధ్యావనపెల్లి గణేష్, గజం రవి, కౌన్సిలర్ నునుగొండ నరేష్, బత్తుల నరేష్, పూదారి సుధాకర్ గౌడ్, వంగరి విజేందర్, వాసాల నరేష్, బేతు భాస్కర్, గోనె భూమయ్య, ఎనుగందుల హనుమాన్లు, మర్రి భాస్కర్‌తో పాటు పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.







తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ సాధన కోసం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా 1969 ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం రాజీనామా చేసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ అని జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కొండా లక్ష్మ ణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిజాం పరిపాలన కాలం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మ ణ్ బాపూజీ అలుపెరగని పోరాటం చేశారని, ఆయన ఆశయాలను సాధించేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలే నేటి తరానికి బంగారు బాటలు వేశాయని కొనియాడారు. సామాజిక అభ్యున్నతి కోసం శ్రమించిన ఆయన, కష్టకాలంలో న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ రాష్ట్రాలలో శాసన సభ్యుడిగా సేవలు అందించడంతో పాటు మలిదశ ఉద్యమానికి ఆయన ఇల్లు వేదికగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కొండా లక్ష్మ ణ్ బాపూజీ సేవలను గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని, అధికారిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయన జీవితం అందించిన స్ఫూర్తిని అందరూ ముందుకు తీసుకెళ్లాలని, ఆయన చేసిన పనులను ప్రజల్లోకి విస్తృతంగా వ్యాప్తి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ సంఘాల ప్రతినిధులు కొండా లక్ష్మ ణ్ బాపూజీని స్మరించుకుంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పద్మశాలి, బీసీ కుల బంధువులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న సేవలో హైకోర్టు జడ్జి, సినీ హీరో వరుణ్ తేజ్

మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణలోనే ప్రేమక పుణ్యక్షేత్రమైన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి ఈ వి, వేణుగోపాల్, ప్రముఖ హీరో వరుణ్ తేజ్ లు వేర్వేరుగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ రాక సందర్భంగా ఆలయ ఈవో ఆంజన రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో న్యాయమూర్తి గోత్రనామాలపై అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ ఈవోశ్రీ స్వామివారి శేష వస్త్రం తో జడ్జిని సత్కరించగా, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు, జడ్జి వేణుగోపాల్ తో పాటు జగిత్యాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రత్న ప్రభావతి, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నాగేశ్వరరావు పోలీసు అధికారులు పాల్గొన్నారు,కాగా, టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ హనుమాన్ దీక్షలో కొండగట్టు ఆలయానికి చేరుకొని శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ గర్భగుడి లో శ్రీ స్వామివారి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా, ఆల అర్చకులు వేద పండితులు వరుణ్ తేజకు శ్రీ స్వామివారి ఆశీర్వాదనాలను అందించి తీర్థప్రసాదాలతోపాటు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు, వరుణ్ తేజ్ రాక సందర్భంగా ఆయనను చూసేందుకు అనేకమంది అభిమానులు కొండగట్టుకు రావడంతో సందడిగా నెలకొంది, పలువురు ఆయనతో సెల్ఫీలు దిగారు,

